


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com





visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 20 నవంబర్ 2024 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 29

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


ఆనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, కార్తీక మాసం పంచమి రా.8.31, పునర్వసు రా.7.05 వర్జ్యం ఉ.7.03 నుంచి 8.39 తిరిగి రా.3.16 నుంచి 4.54 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.23 నుంచి 12.08 వరకు

## నేడు మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లలో
# అసెంబ్లీ ఎన్నికలు

- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన ఎన్నికల సంఘం
- స్వస్థలాలకు వెళ్తోన్న ఓటర్లు
- ప్రత్యేక రైళ్లు.. బస్సులు నడుపుతున్న సంస్థలు



6 లో

మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లో బుధవారం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల సిబ్బంది ఈవీఎంలు తీసుకుని పోలింగ్ బూత్‌లకు తరలి వెళ్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాలకు ప్రత్యేక హెలికాప్టర్లలో సిబ్బందిని తరలిస్తున్నారు. ఇప్పటికే పోలింగ్ సిబ్బంది ఆయా ప్రాంతాలకు చేరుకున్నారు.

## లాభాల్లో స్టాక్
# మార్కెట్‌లు



5 లో

- స్టాక్ మార్కెట్లలో వరుస నష్టాలకు బ్రేక్
- 239 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 65 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 3.55 శాతం పెరిగిన ఎం అండ్ ఎం షేరు విలువ

## త్వరలో భారత పర్యటనకు
# రష్యా అధ్యక్షుడు

- ఈమేరకు ప్రకటించిన క్రెమ్లిన్
- షెడ్యూల్ ఫిక్స్ చేయడానికి మాస్కో-న్యూ ఢిల్లీ చర్చిస్తున్నాయని ప్రకటన



6 లో

## వివేకా హత్య కేసులో అవినాష్‌కి
# సుప్రీం నోటీసులు



6 లో

- జైలుకు వెళ్లి సాక్షులను ప్రభావితం చేసేందుకు యత్నం చేసారని ఆరోపణలు

తీవ్ర సంచలనం సృష్టించిన మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇందులో భాగంగా.. వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

# ఇది మహిళా ప్రభుత్వం

- వచ్చే పదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్ల మేర వడ్డీ లేని రుణాలు
- వరంగల్ ఒక్క పట్టణానికే 6 వేల కోట్ల పనులు మంజూరు చేశాం
- వరంగల్ పట్టణాన్ని మహా నగరాన్ని చేసే దిశగా అడుగులు వేస్తున్నాం
- ప్రజా విజయోత్సవ సభలో భట్టి విక్రమార్క



2 లో

## ఇరాన్ అణుస్థావరాలపై
# దాడి చేశాం



6 లో

- అణు పరికరాల సరఫరా కేంద్రం ధ్వంసం
- పార్లమెంటులో వెల్లడించిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు

## మణిపుర్‌లో శాంతికి
# రాష్ట్రపతి జోక్యం అవశ్యం

- రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కోరిన
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



6 లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


# కాంగ్రెస్ ఓ అబద్ధాల పార్టీ

- ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు ఏమయ్యాయి
- ఎప్పుడు అమలు చేస్తారు
- ఎంపీ ఈటల రాజేందర్



7 లో

కాంగ్రెస్ పార్టీ అబద్ధాల పునాదుల మీద నడుస్తున్నదని బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ విమర్శించారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మల్క్ జ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాల పునాదుల మీద నడుస్తున్నది. మోసగించేవాణ్ణి నమ్ముతారు.. అబద్ధాలు చెప్పేవారిని ఇష్టపడుతారని రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చెప్పిండు. దాన్ని తూ.చ తప్పకుండా అమలు చేస్తున్నట్లుగా ప్రజలు చర్చించుకుంటున్నరన్నారు.

## తెలంగాణలో కేసీఆర్ అనే మొక్కను
# మొలవనివ్వను




7 లో

- సూర్య, చంద్రులు ఉన్నంత కాలం సంక్షేమ పథకాలు అందిస్తాం
- ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే అధికారంలోకి వచ్చాం
- ఆడబిడ్డల రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మా మీద ఉంది
- మంత్రి వర్గంలో కొండా సురేఖ, సీతక్కలకు మంత్రులుగా అవకాశం కల్పించాం
- సీఎం రేవంత్ రెడ్డి


తెలంగాణ గడ్డపై సూర్య, చంద్రులు ఉన్నంత వరకూ ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలు, ఆడబిడ్డలకు సంక్షేమ పథకాలు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే తాను టీపీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా ఎన్నిక అయ్యానని రేవంత్ రెడ్డి చెప్పారు. మీరు భుజాల మీద మోయబట్టే మేమంతా ఇవాళ వివిధ హోదాల్లో ఉన్నామని సీఎం చెప్పారు.

## అంతా ఇంతే!




మీరేమో ఇక్కడ నాటుతున్నారు
రేవంతేమో అక్కడ
పికేస్తానంటున్నారు

## కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ
# జీవో రద్దు




2 లో

### సరికాదని కొట్టివేసిన ఉన్నత న్యాయస్థానం

తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ జారీ చేసిన జీవోను హైకోర్టు రద్దు చేసింది. సెక్షన్ 10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవో 16ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో లెక్చరర్లను గతంలో ప్రభుత్వం క్రమబద్ధీకరించింది.

## బీసీలకు రిజర్వేషన్లు
# పెంచాలి



7 లో

- ఆ తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి
- కమిషన్ చైర్మన్‌తో బీసీ సంఘాల నేతల చర్చలు
- బీసీలకు న్యాయం చేయాలని బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్

## జ్ఞానాన్ని ప్రసాదించే దేవాలయాలే
# గ్రంథాలయాలు

- జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని త్వరలోనే మోడల్ గ్రంథాలయంగా తీర్చిదిద్దుతాం
- 57వ జాతీయ గ్రంథాలయ ఉత్సవాల ముగింపు సమావేశానికి మంత్రి అనసూయ సీతక్క

జ్ఞానాన్ని ప్రసాదించే దేవాలయాలే గ్రంథాలయాలని ములుగు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని త్వరలోనే మోడల్ గ్రంథాలయంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు.



7 లో

## లగచర్ల ఘటనలో కోర్టు ఎదుట లొంగిపోయిన సురేష్



- కోర్టు సురేశ్‌కు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్
- కొడంగల్ ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు
- సంగారెడ్డి జైలుకు తరలింపు

2 లో

## రాజ్యాంగేతర శక్తిగా
## సీఎం రేవంత్ సోదరుడు



2 లో

- అధికారులకు సైతం ఫోన్లోనే ఆదేశాలిస్తున్నాడు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు
- కలెక్టర్‌పై పిల్లలు హత్యాయత్నం చేశారా ?
- కొడంగల్‌లోనే మొదట తిరుగుబాటు మొదలైంది
- సంగారెడ్డి జిల్లా న్యాలకల్లో రైతుల పోరాటం
- త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు సిద్ధమవుతున్న జనం

# ఎవర్ నార్త్ గ్లోబల్ సామర్థ్య కేంద్రం ఏర్పాటుతో వెయ్యి మందికి కొత్తగా ఉద్యోగాలు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నూతన ఆవిష్కరణలకు ప్రపంచ గమ్య స్థానంగా హైదరాబాద్ తన స్థానాన్ని సుస్థిర పర్చుకుంటోందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేసారు హైటెక్ సిటీలోని సత్వ నాలెడ్జ్ పార్కులో ఎవర్నార్త్ ఆరోగ్య సేవల సంస్థ ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి గ్లోబల్ సామర్థ కేంద్రాన్ని(జిసిసి) ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. మొదటి దశలో ఎవర్ నార్త్ 1,000 మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తుందని శ్రీధర్ బాబు తెలిపారు. ఈ ఆధునిక కేంద్రం హైదరాబాద్లోని నిపుణుల సామర్థ్యాన్ని వినియోగించుకుని ఆరోగ్యరంగంలో ఐటీ వినియోగాన్ని మరింత విస్తృతపరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. బెంగళూరులోని సిగ్నా హెల్త్ సొల్యూషన్స్ సంస్థ, అంతర్జాతీయ ఆరోగ్య వ్యాపారానికి డేటా, అనలిటిక్స్, లాంటి సాంకేతిక సేవలను అందించే కేంద్రంగా ఎవర్ నార్త్ పనిచేస్తుందని ఆయన వివరించారు. సిగ్నా సంయుక్త భాగస్వామ్యం ద్వారా ఎవర్ నార్త్ 1.9 కోట్ల భారతీయులకు ఆరోగ్య సేవలను అందిస్తోంది. 75,000 మంది ఉద్యోగులు, 30కు పైగా దేశాల్లో 18.6 కోట్ల వినియోగదారులతో, ఆరోగ్య సేవల రంగంలో నూతన ఆవిష్కరణలకు, ఇంటెలిజెన్సు దోహదం చేస్తోందని శ్రీధర్ బాబు వెల్లడించారు.

ఎవర్ నార్త్ జిసిసి కేంద్రం 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్యకలాపాలు నిర్వహించడం వల్ల పరోక్షంగా కూడా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని శ్రీధర్ బాబు తెలిపారు.

కార్యక్రమంలో సిగ్నా గ్రూప్ ప్రధాన సమాచార అధికారి నోయెల్ ఎడర్, రాష్ట్ర ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ, రాష్ట్ర లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ డైరెక్టర్ శక్తి నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో కేటీఆర్ డ్రామాలాడుతున్నారు

- రైతులను అధికారుల పైకి రెచ్చగొట్టింది ఎవరో
- పదేళ్లు అధికారం ఇస్తే ఏం చేశారో చెప్పాలని నిలదీత
- లగచర్ల ఘటన ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి
- కాంగ్రెస్ లోక్ సభ సభ్యుడు మల్లు రవి ఆగ్రహం



న్యూఢిల్లీ: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీలో డ్రామాలాడుతున్నారని కాంగ్రెస్ లోక్ సభ సభ్యుడు మల్లు రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో అమాయక రైతులు, ప్రజలను అధికారుల పైకి రెచ్చగొట్టింది కేటీఆర్ కాదా? అని ప్రశ్నించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... పదేళ్ల పాటు తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్కు అధికారం ఇస్తే ఏం చేశారో చెప్పాలని నిలదీశారు.

లగచర్ల ఘటనకు కారణం కేటీఆర్ అని తేలిందని, అందుకే ఆయన కొత్త డ్రామాలకు తెరలేపారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు రైతుల ముసుగులో కలెక్టర్, అధికారుల మీద దాడి చేశారని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేందుకు పథకం ప్రకారమే ఆ పార్టీ కుట్రలు చేస్తోందన్నారు.

లగచర్ల ఘటన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై జరిగిన దాడి కాదని, ప్రజాస్వామ్య పాలనపై జరిగిన దాడి అన్నారు. ప్రభుత్వంపై ఎలాంటి వ్యతిరేకత లేకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ ప్రజలను రెచ్చగొడుతోందని ఆరోపించారు.

# ఇది మహిళా ప్రభుత్వం

- వచ్చే పదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్ల మేర వడ్డీ లేని రుణాలు
- వరంగల్ ఒక్క పట్టణానికి 6 వేల కోట్ల పనులు మంజూరు చేశాం
- వరంగల్ పట్టణాన్ని మహా నగరాన్ని చేసే దిశగా అడుగులు వేస్తున్నాం
- ప్రజా విజయోత్సవ సభలో భట్టి విక్రమార్క



వరంగల్ : హనుమకొండలో ప్రజా పాలన–ప్రజా విజయోత్సవ సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వరంగల్ ఒక్క పట్టణానికి 6 వేల కోట్ల పనులను మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం ఇది అని, వరంగల్ పట్టణాన్ని మహా నగరాన్ని చేసే దిశగా ఈ ప్రభుత్వం అడుగులు వేస్తున్నామన్నారు. మహిళ వడ్డీ లేని రుణాలు ఇవ్వాలనే ఆలోచనలో అన్ని ఆ నాటి ఇందిరమ్మ ప్రభుత్వం లో తెచ్చినవే.. అలాంటి సంక్షేమ పథకాలను టి ఆర్ ఎస్ ప్రభుత్వం తీసేసిందని ఆయన మండిపడ్డారు. మహిళ సంఘాలకు రుణాలు ఇవ్వడమే కాదు వాటి తో వ్యాపారం చేసిన మహిళ సంఘాలను బలోపేతం చేసే ఆలోచనలు చేస్తోందని, మహిళ సంఘాలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను పెట్టి ఆ విద్యుత్తును రాష్ట్ర ప్రభుత్వం కొని వారికి లాభాలు వచ్చేలా ఆలోచనలు చేసిన ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన అన్నారు. ఇది మహిళ ప్రభుత్వం.. మేము ఇచ్చింది చూసుకోండి అని ఆయన అన్నారు. మేము ఇచ్చింది చూస్తే కొందరికి కళ్ళు తిరుగుతున్నాయన్నారు.

అస్తవ్యస్తంగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ఏమీ చేయకపోవడం ప్రతిపక్షాల ఆరోపణగా ఉండగా, తాము మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నామని భట్టి విక్రమార్క అన్నారు. గత సీఎం కేసీఆర్ను విమర్శిస్తూ, వరంగల్ జిల్లాలో ఆయన ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం పై సెటైర్ వేశారు. కేసీఆర్ కుర్చీవేసి కాలనీ కట్టిస్తానని చెప్పి, దావత్ ఇవ్వాలనిచ్చినా ఆయన కనిపించలేదు అని భట్టి విక్రమార్క అన్నారు. కాగా, తమ ప్రభుత్వం వరంగల్లో కాళోజీ కళాక్షేత్రాన్ని ఆరు నెలల్లోనే పూర్తి చేసి ప్రారంభించిందని, కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేస్తున్నామని చెప్పారు.

### లగచర్ల ఘటనలో కోర్టు ఎదుట

## లొంగిపోయిన ఏ-2 సురేశ్



కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 19): వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో జిల్లా కలెక్టర్, ఇతర అధికారులపై జరిగిన దాడి సంఘటనలో కీలక నిందితుడు ఏ–2 బోగమోని సురేశ్ మంగళవారం కొడంగల్ మున్సిఫ్ కోర్టు ఎదుట లొంగిపోయాడు. దీంతో దాడి సంఘటనలో ఏ–2గా ఉన్న సురేశ్ను విచారించేందుకు అనుమతి ఇవ్వాలని పోలీసులు కోర్టుకు కోరినట్లు సమాచారం. కోర్టు మాత్రం సురేశ్కు 14 రోజుల జ్యూడిషియల్ రిమాండ్ విధించడంతో కొడంగల్ ప్రభుత్వాసుత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి సంగారెడ్డి జైలుకు పంపించారు. ఇదే సంఘటనలో ఏ–38గా ఉన్న నీరటి సురేశ్, ఏ–55గా ఉన్న చిన్న హన్మంతును పోలీసులు కోర్టులో హాజరు పర్చగా 14 రోజులు రిమాండ్ విధించడంతో ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి సంగారెడ్డి జైలుకు తరలించారు.





# రాజ్యాంగేతర శక్తిగా సీఎం రేవంత్ సోదరుడు

- అధికారులకు సైతం ఫోన్లోనే ఆదేశాలిస్తున్నాడు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు
- కలెక్టర్పై పిల్లలు హత్యాయత్నం చేశారా ?
- కొడంగల్ లోనే మొదట తిరుగుబాటు మొదలైంది
- సంగారెడ్డి జిల్లా న్యాలకల్లో రైతుల పోరాటం
- త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు సిద్ధమవుతున్న జనం



సంగారెడ్డి: రేవంత్ రెడ్డి సీఎం పదవి ఐదేళ్లేనని గుర్తుంచుకోవాలని, ఆయనకు దమ్ముంటే తమతో కొట్లాడాలని, రాజకీయంగా తలపడాలి కానీ పేదలు, రైతులకు మాత్రం నష్టం కలిగొంచవద్దని కేటీఆర్ ( హెచ్చరించారు. సంగారెడ్డి సెంట్రల్ జైల్లో ఉన్న లగచర్ల బాధితులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం నాడు పరామర్శించారు. వారితో ములాఖత్ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తమ వద్ద నుంచి భూములు లాక్కోవద్దని నిరసన తెలిపిన లగచర్ల రైతులపై నమోదు చేసిన కేసులన్నీ ఎత్తివేసి, వారిని జైళ్ల నుంచి తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 30, 40 కిలోల బరువు కూడా లేని పిల్లలు అధికారులపై హత్యాయత్నం చేశారంటూ కేసులు పెట్టడానికి రేవంత్ రెడ్డికి మనసు ఎలా వచ్చిందని ప్రశ్నించారు. కష్టపడి సాధించుకున్న రాష్ట్రంలో రేవంతడ్డి రాబందులా మారారని కేటీఆర్ విమర్శించారు. గతంలో ఫార్మా కంపెనీలను విమర్శించిన రేవంతడ్డి ఇప్పుడు కేసీఆర్ హైదరాబాద్ శివార్లలో ఫార్మాసిటీ పెడితే తన కుటుంబసభ్యుల కోసం మార్చారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ లోనే మొదట తిరుగుబాటు మొదలైందని, సంగారెడ్డి జిల్లా న్యాలకల్లో కూడా రైతులు పోరాటం చేస్తున్నారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన, పోరాటం మొదలవుతుందని హెచ్చరించారు.

సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతిరెడ్డి రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్నారు. ఫోన్లో ఆయన ఇచ్చే ఆదేశాలను అధికారులు పాటిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ఫార్మా సిటీ కోసం వేల ఎకరాలు కావాలని రేవంత్ సర్కార్ చెబుతోంది. తమ భూములు తీసుకోవద్దని చెప్పినందుకు వారిపై అక్రమ కేసులు బనాయించి రైతులు, పేదల్ని వేధింపులకు గురిచేస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్ పై విమర్శలు గుప్పించారు. ఫార్మా సిటీ పేరుతో జరుగుతున్న ఆందోళనలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు.


కొడంగల్ను అల్లుడి ఫార్మా కంపెనీకి రాసివ్వాలని రేవంత్ రెడ్డి ప్రయత్నం అల్లుడి ఫార్మా కంపెనీకి కొడంగల్ను రాసివ్వాలని రేవంత్ రెడ్డి ప్రయత్నం చేయగా ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారు. వారిని భయపెట్టి భూములు లాక్కునేందుకు కలెక్టర్, ఉన్నతాధికారులపై హత్యాయత్నం అంటూ రైతులపై అక్రమ కేసులు పెట్టారు.

ఇప్పుడు కొడంగల్ తలెత్తిన పరిస్థితి, రాబోయే రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా ఎదుర్కోవాల్సి ఉంటుంది. కేసులు పెడితే ఏం చేయాలో మాకు తెలుసు. కొట్లాడి రాష్ట్రాన్ని సాధించుకున్నోళ్లం. ఈ కేసులు, పోరాటాలు మనకు కొత్త కాదు. అక్రమ కేసులు పెడితే బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడవద్దు. వీటిని చట్ట పరంగా కోర్టుల్లోనే ఎదుర్కొని కాంగ్రెస్ నేతలకు బుద్ధి చెబుతాం. రేవంత్ రెడ్డికి చేతైనేతే మాతో పోరాడాలని, పేదలు, రైతులతో పోరాడి ఇబ్బంది పెట్టడం సరికాదని కేటీఆర్ పేర్కొన్నారు.

### తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగుల

## క్రమబద్ధీకరణ జీవో రద్దు

సరికాదని కొట్టివేసిన ఉన్నత న్యాయస్థానం





హైదరాబాద్: తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ జారీ చేసిన జీవోను హైకోర్టు రద్దు చేసింది. సెక్షన్ 10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవో 16ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో లెక్చరర్లను గతంలో ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించారని.. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరుద్యోగులు హైకోర్టులో సవాల్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పునకు ఇది విరుద్ధమని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. విచారణ చేపట్టిన హైకోర్టు జీవోను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. ఇప్పటికే క్రమబద్ధీకరణ అయిన ఉద్యోగులను తొలగించవద్దని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇక ముందు భర్తీ చేసే ఉద్యోగాలన్నీ చట్ట ప్రకారం చేయాలని తెలిపింది. రాష్ట్రంలో ఇక నుంచి కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయకుండా నోటిఫికేషన్ల ద్వారా మాత్రమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని హైకోర్టు ఆదేశించింది.

రాష్ట్రంలోని మొత్తం 40 విభాగాల్లో ఉన్న 5,544 కాంట్రాక్టు ఉద్యోగులను గత ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 2,909 మంది జూనియర్ లెక్చరర్లు, 184 మంది జూనియర్ లెక్చరర్లు(ఒకేషనల్), 390 మంది పాలిటెక్నిక్, 270 మంది డిగ్రీ లెక్చరర్లు, సాంకేతిక విద్యాశాఖలో 131 మంది అటెండర్లు, వైద్య ఆరోగ్యశాఖలోని 837 మంది వైద్య సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 158 మంది ఫార్మాసిస్టులు, 230 మంది సహాయ శిక్షణ అధికారులు ఉన్నారు.

# పట్నం నరేందర్ రెడ్డికి ఊరట

- ఇంటి భోజనాన్ని అనుమతించాలి
- అధికారులకు హైకోర్టు కీలక ఆదేశాలు



వికారాబాద్ : లగచర్లలో ఈనెల 11న ఫార్మా కంపెనీ భూసేకరణ ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన జిల్లా కలెక్టర్ బ్యాఎండంపై గ్రామస్తులు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపించారు. ప్రస్తుతం ఆయన చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉండగా.. హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. పట్నం వేసిన క్వాష్ పిటిషన్పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. నరేందర్ రెడ్డికి చర్లపల్లి జైలులో అందరు ఖైదీలతో ఉంచకుండా స్పెషల్ బ్యారక్ ఇవ్వాలని ఆదేశించింది. అలాగే ఇంటి భోజనం అనుమతించాలని చర్లపల్లి జైలు సూపరింటెండెంట్ను హైకోర్టు ఆదేశించింది. దీంతో రిమాండ్ ఖైదీగా ఉన్న పట్నం నరేందర్ రెడ్డికి స్వల్ప ఊరట లభించినట్లయింది.

లగచర్లకు ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ..ఇక లగచర్లలో పలువురు రైతులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. ఇప్పటికీ అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు గ్రామాల్లోకి వచ్చి ఆడవారి పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో లగచర్ల ఘటనలో ప్రస్తుత పరిస్థితులను తెలుసుకునేందుకు.. ఘటనకు సంబంధించి అసలు వాస్తవాలు తెలుసుకునేందుకు మహిళా సంఘాల జేఏసీ నేతలు నేడు లగచర్లకు బయల్దేరారు. అయితే పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసుల తీరుపై మహిళా సంఘాల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.లగచర్లలో జరిగిన అమానుషాన్ని ప్రపంచానికి తెలియజేయాలంటూ బాధితుల నుంచి తమకు ఫోన్లు వచ్చాయని చెప్పారు. పోలీసులు తమను లైంగికంగా వేధించారంటూ, అసభ్యంగా తిట్టారంటూ మహిళలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారని వెల్లడించారు. ఘటనకు సంబంధించి వాస్తవాలను ప్రజలకు తెలియజేసేందుకు ఫ్యాక్ట్ ఫైండింగ్ కోసం తాము లగచర్లకు బయల్దేరామని.. పోలీసులు మాత్రం దౌర్జన్యంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.

MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన
Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.
CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి 31.12.2023 & MSGL, SPL.16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 31.03.2024 and MSGB, SME Suvarna & EMI due up to 30.09.2024 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 28.11.2024 & 29.11.2024 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**Auction Date:28.11.2024 - AFZALGUNJ-GOWLIGUDA CHAMAN ROAD:** 2801000325, 2801000381, 2801000420, 2801000426, F8392. **AMBERPET:** 085300162, 085300202, 085300311, 085300440, 085300477, 085300481, 085300485, 085300501, 085300511, 085300524, 085300527. **CHAITANYAPURI-HYDERABAD:** 2959000153, 2959000217, 2959000218, 2959000222, 2959000232, 2959000251, 2959000261, 2959000395, 2959000396, 2959000405, 2959000411, 2959000412, 2959000431. **GUDIMALKAPUR-HYDERABAD:** 3370000047, 3370000059, 3370000114, 3370000144, 3370000173, 3370000181, 3370000227, 3370000228, 3370000232, 3370000270, 337000398, 337000418, 337000520, 337000675, 337000726, 337000755, 337000756, 337000760, 337000783. **KARWAN-HYDERABAD:** 361600008, 3616000763, 3616000869, 3616001088, 3616001106, 3616001131, 3616001145, 3616001149. **KAVADIGUDA-SECUNDERABAD:** 3338000122, 3338000131, 3338000140, 3338000149, 3338000180, 3338000182, 3338000212, 3338000248, 3338000263, 3338000270, 3338000274, 3338000289, 3338000290, 3338000299, 3338000303, 3338000306, 3338000308, 3338000309, 3338000321. **KISHANBAGH-HYDERABAD:** 3533000603, 3533000610, 3533000615, 3533000618, 3533000624, 3533000643, 3533000653, 3533000663, 3533000669. **LANGER HOUSE-HYDERABAD:** 1732000531, 1732000534, 1732000536, 1732000541, 1732000557, 1732000578, 1732000591, 1732000596. **MALAKPET-MARKET YARD STREET:** 226300169, 226300248, 226300351, 226300354, 226300381, 226300384. **MEHDIPATNAM-CITY BUS STAND:** 294600361, 294600417, 294600456, 294600469, 294600538, 294600557, 294600558, 294600564, 294600565, 294600574, 294600602, F15159. **NIMBOLI ADDA-KACHIGUDA:** 318400277, 318400406, 318400408, 318400410, 318400423, 318400427, 318400438, 318400455, 318400485, 318400488, 318400493. **PURANAPOOL-HYDERABAD:** 343900504, 343900614, 343900695, 343900797, 343900807, 343900812, 343900905, 343901229, 343901269, 343901290, 343901294, 343901303, 343901315, 343901337, 343901341, 343901347, 343901352, 343901362, 343901394, 343901400, 343901411, 343901419, 343901422, 343901425, 343901444, 343901500, 343901515, 343901538, 343901543. **R P ROAD-SECUNDERABAD:** 188200029, 188200190, 188200222, 188200332, 188200362, 188200363, 188200367, 188200369, 188200370. **RAM NAGAR-HYDERABAD:** 083300145, 083300180, 083300200, 083300243, 083300279, 083300284, 083300285, 083300287, 083300393, 083300413, 083300432. **RAMKOTE-X ROAD:** 3376000115, 3376000195, 3376000196, 3376000214, 3376000268, 3376000297, 3376000308, 3376000315, 3376000320, 3376000326, 3376000327, 3376000330, 3376000337, 3376000339, 3376000342, 3376000347, 3376000353, 337600050. **SAIDABAD-MADANNAPET:** 3386000367, 3386000556, 3386000640, 3386000665, 3386000677, 3386000780, 3386000793, 3386000797, 3386000832, 3386000838, 3386000840, 3386000862, 3386000867, 3386000876, 3386000880, 3386000883, 3386000890, 3386000900, 3386000902, 3386000913, 3386000916, 338600261, 338600263, 338600264. **SAIDABAD-MAIN ROAD:** 338900359, 338900363, 338900364, 338900367, 338900369, 338900385. **SANATHNAGAR:** 153800355, 153800360, 153800361, 153800400, 153800403, 153800428, 153800465. **SANTHOSH NAGAR:** 0773000003, 0773000132, 0773000140, 0773000163, 0773000178, 0773000179, 0773000181, 077300362, 077300384, 077300506, 077300507, 077300523, 077300539, F22692. **SEETARAMPET-HYDERABAD:** 3655000160, 3655000224, 3655000229, 3655000254, 3655000270, 3655000285, 3655000310, 3655000321, 3655000323, 3655000326, 3655000328, 3655000330, 3655000334, 3655000350, 3655000353, 3655000369, 3655000378, 3655000379, 3655000383, 3655000384, 3655000432, 365500396, 365500562, 365500659, 365500668, 365500680, F11643, F15439. **SEETHAFHAL MANDI:** 1792000299, 1792000331, 1792000346, 1792000354, 1792000355, 1792000356, 1792000357, 1792000364, 1792000370, 1792000378, 1792000379, 1792000384, 1792000393, 1792000395, 1792000403, 1792000406, 1792000420, 179200149, 179200155, F11640. **SHALIVAHANA NAGAR-HYDERABAD:** 297200038, 2972000862, 2972000938, 2972001043, 2972001163, 2972001197, 2972001201, 2972001222, 2972001225, 2972001251, 2972001273, F15367. **TOLI CHOWKI:** 0832000242, 0832000270, 0832000334, 0832000335, 0832000342, 0832000346, 0832000347, 0832000354, 832000360, 0832000387, 0832000390, 0832000391, 0832000397, 083200060, 083200061, 083200066, 083200072, 083200133, 083200141, 083200143. **WARASIGUDA:** 150000290, 150000372, 150000387, 150000428, 150000461, 150000467, 150000468, 150000542, 150000543, 150000553, 150000565, 150000568, 150000572, 150000574, 150000575, 150000576, 150000586, 150000600, 150000615, 150000620, 150000627, 150000637, 150000651, 150000656.


**Auction Date:29.11.2024 - ASHOK NAGAR-CROSS ROAD:** 173900136, 173900137, 173900193, 173900228, 173900280, 173900285, 173900307, 173900337, 173900343, 173900364, 173900374, 173900382, 173900383, 173900394, 173900402, 173900423, 173900425. **BALKAMPET:** 3369000390, 3369000399, 3369000402, 3369000410, 3369000451, 3369000470, 3369000474, 3369000478, 3369000494, 3369000504, 3369000507, 3369000508, 3369000514, 3369000515, 3369000519, 3369000525, 3369000527, 3369000528, 3369000531, 3369000532, 3369000534, 3369000537, 3369000543, 3369000556, 336900098, 336900139, 336900162, F12563. **BANJARAHILLS:** 078600426, 078600456, 078600461, 078600479, 078600499, 078600504, 078600506. **BARKATPURA-MAIN ROAD:** 255300124, 255300294, 255300295, 255300299, 255300319, 255300323, 255300355. **CHANDRAYENGUTTA-HYDERABAD:** 2970000067, 2970000093, 2970000097, 2970000103, 2970000113, 2970000149, 2970000184, 2970000244, 2970000246, 2970000283, 2970000314, 2970000317, 2970000320, 2970000348, 2970000372, 2970000387, 2970000388, 2970000393, 2970000395, 2970000409, 2970000413, 2970000433, 2970000468, 2970000478, 297000429, 297000476, 297000490, 297000584, 297000598, 297000675. **DILSUKHNAGER:** 048800142, 048800229, 048800231, 048800273, 048800278, 048800283, 048800291, 048800316, 048800333, 048800340. **ERRAGADDA:** 296800181, 296800282, 296800430, 296800457, 296800459, 296800460, 296800490. **FALAKNUMA-HYDERABAD:** 1965001118, 1965001151, 1965001156, 1965001169, 1965001249, 1965001428, 1965001571, 1965001576, 1965001591, 1965001592, 1965001618, 1965001631, 1965001632, 1965001644, 1965001664, 1965001674, 1965001676, 1965001679, FLNM#50/T1-MG. **GAZI-E-MILLATH COLONY-HYDERABAD:** 3615000781, 3615000931, 3615001036, 3615001077, 3615001129, 3615001254, 3615001403, 3615001404, 3615001406, 3615001408, 3615001409, 3615001415, 3615001423, 3615001430, 3615001437, 3615001439, 3615001453, 3615001461, 3615001463, 3615001473, 3615001481, 3615001486, 3615001487, 3615001507, 3615001508, 361500151, 3615001512, 3615001521, 3615001533, 3615001547, 3615001551, 3615001557, 3615001558, 3615001561, 3615001564, 3615001569, 3615001572, 3615001588, 3615001605, 3615001606, 3615001618, 361500166, 361500174, F18640, F18664, F21004. **HUSSAINI ALAM-HYDERABAD:** 334300370, 334300376, 334300388, 334300398, 334300407, 334300422, 334300428, 334300429. **HYDERABAD-BIBI BAZAR:** 343800216, 343800558, 343800560, 343800568, 343800572, 343800576, 343800593, 343800628, 343800630, 343800634, 343800639, 343800649. **HYDERABAD-CHIRAGALI LANE:** 304200176, 304200181, 304200195, 304200270, F6472. **HYDERABAD-DABEERPURA CROSS ROAD:** 3286000176, 3286000191, 3286000194, 3286000197, 3286000198, 3286000201, 3286000203, 3286000212, 3286000215, 3286000217, 3286000227, 3286000232, 3286000239, 3286000240, 3286000246, 3286000250, 3286000251, 3286000252, 3286000254, 3286000258, 3286000274, 3286000285, 3286000286, 3286000288, 328600285, 328600317, 328600618, 328600620, 328600629, F16936. **HYDERABAD-KOTI BUS STAND:** 303300566, 303300574, 303300580, 303300589, 303300595, 303300612, 303300621, 303300645, 303300660, 303300664, 303300680, 303300682, 303300686, 303300688, F14717. **HYDERABAD:** 036600304, 036600392, 036600397, 036600402, 036600403, 036600414, 036600429, 036600452. **KHAIRATHABAD-CHINTAL BASTHI:** 2624000457, 2624000493, 2624000548, 2624000674, 2624000702, 2624000717, 2624000727, 2624000734, 2624000745, 2624000752, 2624000753, 2624000765, 2624000769, 2624000771, 2624000778, 2624000783, 2624000791, 2624000794, 2624000797, 2624000810, 2624000815, 2624000816, 2624000823, 2624000828, 2624000834, 2624000836, 2624000840, 2624000842, 262400256, 262400260, 262400265, 262400281, 262401045, F19724. **LAL DARWAZA:** 341200548, 341200586, 341200623, 341200640, 341200670, 341200678, 341200706, 341200734, 341200795, 341200897, 341201051, 341201178, 341201278, 341201299, 341201419, 341201423, 341201508, 341201509, 341201623, 341201659, 341201667, 341201673, 341201675, 341201693, 341201695, 341201704, 341201728, 341201731, 341201739, 341201744, 341201772, 341201780, 341201781, 341201799, 341201802, 341201810, 341201821, 341201849, 341201850, 341201871, 341201894, 341201920, 341201923, 341201930, 341201951, 341201955, 341201983. **MOOSAPET-HYDERABAD:** 4146000330, 4146000354, 4146000368, 4146000375, 4146000397, 4146000406, 4146000410, 4146000420, 4146000421, 4146000427, 4146000431, 4146000445, 414600140, GL/MSPT/2. **RING ROAD-MOGHAL KA NALA:** 4361000228, 4361000252, 4361000260, 4361000261, 4361000313, 4361000319, 4361000324, 4361000326, 4361000330, 4361000340, 4361000341, 4361000346. **S.R.NAGAR:** 064100467, 064100753, 064100755, 064100756, 064100871, 064100881, 064100884, 064100885, 064100890, 064100891, 064100900, 064100917, 064100918, 064100919, 064100928, 064100932, 064100940, 064100944, 064100950, 064100951, 064100956, 064100966, 064100979, 064100989, 064100993, 064101002, 064101003, 064101014, 064101024, 064101029, F54926, F55045, F55411, F55910, F56399, F56508. **SHAIKPET-BANJARAHILLS:** 1430000035, 143000057, 1430000604, 1430001261, 1430001275, 1430001287, 1430001397, 1430001402, 1430001479, 1430001652, 1430001662, 1430001709, 1430001754, 1430001806, 1430001823, 1430001842, 1430001867, 1430001876, 1430001881, 1430001890, 1430001897, 1430001902, 1430001913, 1430001920, 1430001929, 1430001939, 1430001941, 1430001958, 1430001960, 1430001961, 1430001965, 143000198, 1430001981, 1430001984, 1430002002, 143000202, 1430002024, 1430002032, 1430002042, 1430002043, 1430002044, 1430002046, 1430002053, 1430002058, F24684, F27833, F27863, F28406, F28407, F30339. **SHALIBANDA-MAIN ROAD:** 341000140, 341000204, 341000248, 341000256, 341000265, 341000322, 341000350, 341000370, 341000415, 341000489, 341000492, 341000520, 341000528, 341000541, 341000573, F8239, F8277, F8525, F9702. **SHIVAM ROAD(HYDERABAD):** 053200352, 053200359, 053200372, 053200398, 053200404, 053200408. **SULTAN BAZAR-HYDERABAD:** 218500289, 218500292, 218500295, 218500296, 218500307, 218500308. **SYED ALI CHABUTRA-HYDERABAD:** 2971000377, 2971000381, 2971000457, 2971000527, 2971000530, 2971000557, 2971000588, 2971000706, 2971000716, 2971000718, 2971000734, 2971000751, 2971000758, 2971000761, 2971000772, 2971000801, 2971000806, 2971000810, 2971000811, 2971000819, 2971000823, 2971000826, 2971000830. **TILAKNAGAR:** 1906000269, 1906000307, 1906000330, 1906000436, 1906000442, 1906000444, 1906000452, 1906000462, 1906000469, 1906000483, 1906000517.


వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 09.12.2024 & 10.12.2024 ఉ.10.00 గం.లకు Muthoot FinCorp Ltd., First Floor, Sai Towers, H no: 9-10, Sai Towers, Konark Theatre Road, Lalitha Nagar, Dilsukh Nagar, Hyderabad, Telangana, 500060 లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.

ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్

# భూవివాదంలో ప్రత్యర్థికి పోలీసులు అనుకూలం

- ఏడేళ్ల క్రితం చనిపోయిన వ్యక్తిపై కేసు నమోదు
- ఈ సంఘటన నిదర్శనం అంటున్న కుటుంబసభ్యులు




GREATER HYDERABAD MUNICIPAL CORPORATION

DEATH CERTIFICATE

Place of Death : NARAYANA HRUDAYALAYA HOSPITALS,SURARAM,QUTBULLAPUR,HYDERABAD

Father/Husband Name : P. GAMYA

Mother Name : ---

Registration Number : 372 Date of Registration : 12-MAR-2018

Permanent address : H.No:2-22/1,Narayanapur,Medak.

Application No: C15000016227

Certified By

Registrar of Births and Deaths
Name: Dr. Dr.C.Mahipal Reddy
Designation: AMOH
CIRCLE No: 15, GHMC

Date: 23-MAR-2018

Note: This is a Digitally Signed Certificate and does not require physical signature.

నర్సాపూర్ : ఓ ఎఫ్ఐఆర్ విషయంలో పోలీసులు అత్యుత్సాహం చూపించారు.. ఏకంగా మరణించిన వ్యక్తిపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ విషయం తెలుసుకుని కుటుంబసభ్యులతో పాటు గ్రామస్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. బతికి ఉన్న వారిపై కేసు నమోదు చేయకుండా చనిపోయినవారి పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఏడేళ్ల క్రితం చనిపోయిన వ్యక్తి పై కేసు నమోదు చేసిన వింత సంఘటన మెదక్ జిల్లా నర్సాపూర్లో జరిగింది. ఓ భూ వివాదంలో మరణించిన వ్యక్తి పేరు ఎఫ్ఐఆర్లో చేర్చారు నర్సాపూర్ పోలీసులు. ఈ విషయం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

నర్సాపూర్ మండలం నారాయణపూర్ శివారులోని లచ్చిరాం తండాలోని 200 సర్వే నంబర్లో కొన్ని సంవత్సరాలుగా భూమివాదం కొనసాగుతుంది. భూ వివాదంలో ఐదుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు నర్సాపూర్ పోలీసులు. కేసు నమోదైన వారిలో పాతులోత్ విఠల్ పేరు ఏ4 గా చేర్చారు. విఠల్ పేరు ఎఫ్ఐఆర్లో ఉండటం చూసి ఆయన కుటుంబీకులు ఒక్కసారిగా ఆశ్చర్య పోయారు. అందుకు కారణం విఠల్ ఏడు సంవత్సరాల క్రితమే చనిపోయాడు. పోలీసులు కనీసం విచారణ చేయకుండనే ఏడేళ్ల క్రితం చనిపోయిన వ్యక్తిపై కేసు పెట్టడం ఏంటని విఠల్ కుటుంబీకులు మండిపడుతున్నారు.

భూవివాదంలో తమ ప్రత్యర్థికి పోలీసులు అనుకూలంగా వ్యవహరిస్తున్నారనేందుకు ఈ సంఘటన నిదర్శనం అంటున్నారు కుటుంబసభ్యులు. మృాఎతుడి ఫోటో, డెత్ సర్టిఫికేట్ను చూపిస్తూ తమను పోలీసులు భూవివాదంలో భయాందోళనకు గురి చేస్తున్నారని వాపోయారు. కేసు పూర్తి దర్యాప్తు చేపట్టకుండానే ప్రత్యర్థులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ లబోదిబోమంటున్నారు విఠల్ కుటుంబీకులు, లచ్చిరాం తండావాసులు.

సూర్య
హైదరాబాద్
బుధవారం
20 నవంబర్ 2024






suryaeditpage@gmail.com

రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) 2024 నవంబర్ 16న ఒడిశా తీరంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి దేశీయంగా అభివృద్ధి చేసిన మొదటి సుదూర శ్రేణి హైపర్ సోనిక్ క్షిపణిని విజయ వంతంగా పరీక్షించింది. దీనితో మన దేశ అమ్ములపొదిలో మరో బలమైన అస్త్రం చేరింది. ఈ హైపర్ సోనిక్ క్షిపణి సాయుధ దళాల కోసం 1,500 కిలోమీటర్ల కంటే ఎక్కువ పరిధి వరకు వివిధ పేలోడ్లను మోసుకెళ్లేలా రూపొందించబడింది. ఈ క్షిపణిని వివిధ రేంజ్ వ్యవస్థలు ట్రాక్ చేశాయని, బహుళ ప్రాంతాలలో మోహరించాయని, డౌన్ రేంజ్ షిప్ స్టేషన్ల నుండి పొందిన ఫ్లైట్ డేటా విజయవంతమైన టెర్మినల్ విన్యాసాలు, ప్రభావాన్ని అధిక స్థాయి ఖచ్చితత్వంతో ధృవీకరించిందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ప్రయోగంతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఎంపిక చేసిన కొన్ని దేశాల జాబితాలో మనదేశం చేరినట్లైంది. హైపర్సోనిక్ వెపన్ టెక్నాలజీలో చైనా, రష్యా, అమెరికా వంటి ప్రధాన సైనిక శక్తులతో పాటు భారతదేశాన్ని నిలబెట్టింది. ఫ్రాన్స్, జర్మనీ, ఆస్ట్రేలియా, జపాన్, ఇరాన్, ఇజ్రాయెల్తో సహా అనేక ఇతర దేశాలు కూడా హైపర్సోనిక్ క్షిపణి వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి ప్రాజెక్టులను మొదలుపెట్టాయి. ఈ క్షిపణిని హైదరాబాద్ లోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మిసైల్ కాంప్లెక్స్ ప్రయోగశాలలు, పలు డీఆర్డీవో ప్రయోగశాలలు, పరిశ్రమలు భాగస్వామ్య మై దేశీయంగా అభివృద్ధి చేశాయి.

## శాస్త్రవేత్తలకు శత కోటి వందనం

" ఒడిశా తీరంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి లాంగ్ రేంజ్ హైపర్ సోనిక్ క్షిపణి ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించడం ద్వారా భారత్ కీలక మైలురాయిని సాధించింది. ఇది చారిత్రాత్మక ఘట్టం, ఈ గణనీయమైన విజయం మన దేశాన్ని ఇటువంటి క్లిష్టమైన అధునాతన సైనిక సాంకేతిక పరిజ్ఞానాల సామర్థ్యాలను కలిగి ఉన్న ఎంపిక చేసిన దేశాల సమూహంలో ఉంచింది. అద్భుతమైన విజయాన్ని సాధించినందుకు డిఆర్డిఒ బృందానికి, మన సాయుధ దళాలకు నేను అభినందనలు తెలియజేస్తున్నాను." అని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ ట్వీట్ చేసారు.

ఈ క్షిపణి రక్షణ దళాల ఉపయోగార్థం పదిహేనువందల కిలోమీటర్లకు మించిన పరిధి వరకు అనేక పేలోడ్లను మోసుకెళ్లే సామర్థ్యం కలిగి ఉంది. అత్యంత వ్యూహాత్మకంగా రూపొందించిన ఈ క్షిపణిని అగ్ని ప్రోగ్రామ్ లోని సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి అభివృద్ధి చేశారు. దీని వేగం మాక్ 5 లేదా ధ్వని కంటే ఐదురెట్లు. వేగాన్ని బట్టిచూస్తే ఈ క్షిపణిని శత్రుదేశ రాడార్లు గుర్తించడం కష్టతరం. వేగం, విన్యాసాల కలయికతో ప్రస్తుత గగనతల రక్షణ ఆయుధ వ్యవస్థలు దీన్ని అడ్డుకోలేవు. రాబోయే సాయుధ దళాల రాకెట్ ఫోర్స్ కోసం ఈ క్షిపణిని అభివృద్ధి చేయడమే కాకుండా భూమి, గాలి, నౌకాదళ వేదికలకు అనుకూలమైనది. వేగం, చురుకుదనంతో ఆధునిక క్షిపణి రక్షణ వ్యవస్థలను అధిగమిస్తుంది. సైన్యం, నౌకాదళం, వైమానిక దళం అంతటా బహుళ ఉపయోగాలు కలిగి ఉంది. నావికాదళ వెర్షన్ సుదూర శ్రేణుల వద్ద శత్రు యుద్ధనౌకలను లక్ష్యం చేసుకుని ఖచ్చితత్వంతో నాశనం చేస్తుంది. అంతే కాకుండా శత్రు వైమానిక వాహక నౌకలను కూడా లక్ష్యం చేసుకోగలదు. ఇది హిందూ మహాసముద్రాన్ని రక్షించడానికి కీలకమైన ఆయుధం. భూమి నుండే శత్రువుల వైమానిక స్థావరాలు వంటి అధిక విలువ గల లక్ష్యాలను ఛేదించడానికి దీనిని మోహరించనున్నారు. మరో ప్రధానమైన విశేషం ఏంటంటే ఇది సంప్రదాయ లేదా అణు వార్హెడ్లను మోసుకెళ్లగలదు.

2019లో ప్రారంభించబడిన హైపర్సోనిక్ టెక్నాలజీ డెమాన్స్ట్రేటర్ వెహికల్ ప్రాజెక్ట్లో ఈ ప్రయోగం రూపొందించబడింది. సెప్టెంబర్ 2020 లోనే ధ్వని వేగం కంటే ఆరు రెట్లు (మాక్ 6) వేగంగా ప్రయాణించగల ఏదైనా క్షిపణిని రక్షణరంగంలోకి చొచ్చుకుపోయే నూతన అత్యాధునిక ఆయుధాలను అభివృద్ధి చేసే దిశగా భారతదేశం తొలి అడుగులు వేసింది. అప్పట్లోనే ఒడిశా ప్రయోగ కేంద్రం నుండి మొదటిసారిగా హైపర్సోనిక్ టెక్నాలజీ డెమోన్స్ట్రేటర్ వెహికల్ (హెచ్ఎస్టిడివి) ఫ్లైట్ పరీక్షను డిఆర్డిఓ విజయవంతంగా నిర్వహించింది.

హైపర్సోనిక్ ఆయుధం అనేది హైపర్సోనిక్ వేగంతో ప్రయాణించగల ఆయుధం. ఇది ధ్వని వేగం కంటే 5 నుండి 25 రెట్లు లేదా సెకనుకు 1 నుండి 5 మైళ్లు (1.6 నుండి 8.0 కిమీ/సె) వేగాన్ని కలిగి ఉంటాయి. హైపర్ సోనిక్ వ్యవస్థలు దశాబ్దాలుగా వాడుకలో ఉన్నాయి. హైపర్సోనిక్ ఆయుధం యొక్క మొదటి రూపకల్పన సిల్బెర్వోగెల్. దీనిని 1930 లలో జర్మన్ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. జాన్ గ్లెన్ 1962 లో భూమి చుట్టూ మొదటి యుఎస్ క్రూడ్ ఫ్లైట్ నుండి భూమికి తిరిగి వచ్చినప్పుడు క్యాప్సూల్ హైపర్సోనిక్ వేగంతో వాతావరణంలోకి ప్రవేశించింది. ప్రపంచంలోని అణు ఆయుధాలలో ఉన్న అన్ని ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు హైపర్సోనిక్గా ఉంటాయి. హైపర్సోనిక్ క్షిపణులు వాటి ఖరీదు కారణాన అధిక పరిమాణంలో ఉత్పత్తి చేయడం ఆర్థికంగా కష్టం. అవి ఒకటి ఏరో-బాలిస్టిక్ రకం. హైపర్సోనిక్ ఏరో-బాలిస్టిక్ సిస్టమ్ ఎయిర్ క్రాఫ్ట్ నుండి జారవిడిచిబడుతుంది. రాకెట్ని ఉపయోగించి హైపర్సోనిక్ వేగంతో వేగవంతం చేయబడుతుంది. రెండు గ్లైడ్ రక వాహనాలు. ఒక హైపర్సోనిక్ గ్లైడ్ వాహనం రాకెట్పై అధిక ఎత్తుకు పంపించబడి ఆపై దాని లక్ష్యాన్ని చేరుకుంటుంది. మూడు క్రూయిజ్ క్షిపణులు. హైపర్సోనిక్ క్రూయిజ్ క్షిపణిని రాకెట్ ద్వారా హైపర్సోనిక్ వేగానికి పెంచుతారు. ఆ వేగాన్ని కొనసాగించడానికి స్క్రామ్జెట్ అని పిలువబడే ఎయిర్ బ్రీతింగ్ యంత్రాన్ని ఉపయోగిస్తుంది. క్రూయిజ్ క్షిపణి దాని లక్ష్యాన్ని గుర్తించడం లేదా ముందుగా నిర్ణయించిన లక్ష్యాన్ని కలిగి ఉంటుంది. ఇది క్షిపణిలో మార్గదర్శక వ్యవస్థను ఉపయోగించి ప్రయాణిస్తుంది. ఈ వ్యవస్థ అత్యంత ముఖ్యమైన అధునాతనమైన భాగం. వ్యూహాత్మక క్షిపణులలో, ఎలక్ట్రానిక్ సెన్సార్లు దాని నుండి విడుదలయ్యే లేదా ప్రతిబింబించే శక్తిని గుర్తించడం ద్వారా లక్ష్యాన్ని గుర్తిస్తాయి. క్రూయిజ్ క్షిపణులను భూదాడులు, నౌకాదళ దాడులు కోసం భూమి, సముద్రం, గాలి నుండి ప్రయోగించవచ్చు. ఇవి భూఉపరితలానికి సాపేక్షంగా దగ్గరగా ఉంటాయి కాబట్టి క్షిపణి నిరోధక వ్యవస్థల ద్వారా వాటిని సులభంగా గుర్తించలేరు. అధిక ఖచ్చితత్వంతో పెద్ద పేలోడ్లను మోసుకెళ్తాయి.

# మళ్లీ మంటల్లో మణిపూర్

- పోలీసులు జరిపిన కాల్పుల్లో మరణాలు
- భద్రతా దళాలపై కుకీ ఆందోళన కారుల దాడులు
- ఘర్షణ పడ్తున్న మెయితీ, కుకీల ప్రతినిధులతో జరగని చర్చలు
- నేటివరకు మణిపూర్ని సందర్శించని ప్రధాని మోడీ
- ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ను తొలగించాలని ఎంతమంది చెప్తున్నా వినని కేంద్రం




పట్ట. హరిప్రసాద్
8790843009

మణిపూర్ మళ్లీ భగ్గుమంటోంది. హింసకు దిగినవారిని కట్టడి చేయడానికి పోలీసులు జరిపిన కాల్పుల్లో ఒక వ్యక్తి మరణించాడు. పరిస్థితిని అదుపు చేయడానికి కేంద్రం అదనంగా మరో 50 కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు బలగాలను పంపింది. దీనితో మణిపూర్ లో కేంద్ర సాయుధ పోలీసు దళాల సంఖ్య 5 వేలకు చేరింది. సోమవారం నాటికి హింసాత్మక సంఘటనలు మరింత పెచ్చరిల్లాయి. టి మెయితీ వర్గానికి చెందిన రెండేళ్ల బాలుడి తల లేని మొండెం, ఆ బాలుడి నాయనమ్మ అర్థ నగ్న మృతదేహం బరాక్ నదిలో తేలుతూ కనిపించాయి. మెయితీలు, కుకీల మధ్య ఘర్షణల్లో మరో ఆరుగురు మరణించారంటున్నారు. భద్రతా దళాలకు కుకీ ఆందోళన కారులకు మధ్య ఘర్షణలు కొనసాగుతున్నాయి. మణిపూర్ లో చాలా చోట్ల కర్ఫ్యూ విధించారు. ఇంటర్నెట్ సదుపాయాన్ని నిలిపివేశారు. అన్ని విద్యా సంస్థలను మంగళవారం దాకా మూసేశారు. ఈ లోగా మణిపూర్లో అధికారంలో ఉన్న ఎన్.డి.ఎ. ప్రభుత్వానికి నేషనల్ పీపుల్స్ పార్టీ నాయకుడు కోన్ రాడ్ సంగ్ మద్దతు ఉపసంహరించారు. అయితే ఎన్.డి.ఎ. ప్రభుత్వానికి వచ్చిన ముప్పేమీలేదు. మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ అసమర్థత, తన బాధ్యతను పూర్తిగా విస్మరించిన మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఉదాసీనత వల్ల గత 19 నెలలుగా మణిపూర్ మండే అగ్నిగుండంగా మారింది. మణిపూర్ పరిస్థితిని చక్కదిద్దడానికి మోదీ సర్కారు ఇంతవరకు చేసింది ఏమీలేదు. కేంద్ర హోం మంత్రి అమిత్ ఒక్కసారి మణిపూర్ వెళ్లివచ్చారు. కానీ ఆయన ఘర్షణ పడ్తున్న మెయితీ, కుకీల ప్రతినిధులతోగానీ, సామాన్య ప్రజలతోగానీ సంప్రదింపులు జరపనేలేదు. కనీసం బాధితులను పరామర్శించిన పాపాన పోలేదు. కొంతమంది ఉన్నతాధికారులను పిలిపించి పరిస్థితిని సమీక్షించానని ఢిల్లీ వెళ్లిపోయారు. మోదీ అయితే దేశదేశాలూ తిరుగుతున్నారు కానీ 2023 మే మూడు నుంచి మణిపూర్లో హింసాత్మక సంఘటనలు జరుగుతున్నా ఆ రాష్ట్రాన్ని సందర్శించాలన్న ఆలోచనే ఆయనకు రాలేదు. ఈ లోగా ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్నారు. అనేక విదేశీయాత్రలు చేసి వచ్చారు. ఇప్పుడు కూడా ఆయన విదేశీ యాత్రల్లోనే ఉన్నారు. మణిపూర్ పరిస్థితిని గాలికి వదిలేసిన మోడీ...చేసిందేమీ లేకపోయినా... రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్దాన్ని నిలిపివేయిస్తానని ప్రగల్భాలు పలుకుతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో అమిత్ షా మణిపూర్ పరిస్థితి కోసం ప్రస్తావనే చేయలేదు.. అక్కడ పరిస్థితి విషమించింది అని తెలియగానే... ప్రచారం మధ్యలోనే నిలిపి ఢిల్లీ పరుగెత్తారు. అక్కడా ఆయన చేసిందల్లా సమీక్షా సమావేశాలే. హింస చెలరేగుతున్న ప్రాంతంలో పరిస్థితిని అదుపు చేయడానికి అమిత్ షా కూడా చేసింది, చేస్తున్నది ఏమీలేదు. మణిపూర్ పరిస్థితిపై మౌనం ప్రదర్శించడం మోదీకి, అమిత్ షాకే చెల్లింది. అక్కడి గవర్నర్ హింస చెలరేగిన వెంటనే పరిస్థితిని కట్టడి చేయాలని అమిత్ షాకే కాక రాష్ట్రపతికి కూడా మొరపెట్టుకున్నారు. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ను తొలగించాలని ఎంతమంది చెప్తున్నా మోదీ ప్రభుత్వ చెవికెక్కడం లేదు.

డబుల్ ఇంజన్ సర్కారు ఉంటే ఏ రాష్ట్రమైనా త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని, శాంతి భద్రతలు సుస్థిరంగా ఉంటాయని ఊదరగొట్టిన మోదీ ప్రభుత్వం... మణిపూర్ మాత్రం పట్టించుకోవడంలేదు. నిజానికి అక్కడ పరిస్థితి చాలా ఘోరంగా ఉంది...

అధికారం కోసం మెయితీ, కుకీ జాతుల మధ్య తంపులు పెట్టింది ఎవరు? అధికారంలో ఉన్నది ఎవరు? జాతి కలహాలు ఇప్పుడు అక్కడ పెద్ద భూతంలా తయారయ్యాయి. గత 19 నెలల కాలంలో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. అనేకమంది మహిళలమీద అత్యాచారాలు జరిగాయి. మహిళలను నగ్నంగా ఊరేగించారు. ఇదంతా ఏదో పరాయి దేశంలోనో, మనకు సంబంధంలేని వ్యవహారంగానో మాత్రమే మోదీ సర్కారు భావిస్తోంది. శాంతి భద్రతలు పరిరక్షించడానికి కానీ చేసిందేమీలేదు. భిన్న జాతుల వారి మధ్య విద్వేషం నింపి అధికారం మాత్రం సంపాదించారు. మణిపూర్ లో కొనసాగుతున్న విధ్వంసం మునుపెన్నడూ లేనిదని, ఈ చిచ్చును చల్లార్చడానికి రాజకీయ, పరిపాలనాపరమైన తగిన చర్యలు తీసుకోవాలని ప్రతిపక్షాలు, నిపుణులు చెప్తున్నా మోదీ ప్రభుత్వంలో చలనంలేదు. మెయితీ మద్దతుదార్లు ప్రభుత్వ కార్యాలయాలకు తాళం పెడ్తున్నారు. కర్ఫ్యూ ఉల్లంఘించి మెయితీ ఉద్యమకారులు ప్రభుత్వ కార్యాలయాలను స్వాధీనం చేసుకుంటున్నారు. సోమవారం నాటికి బయటపడ్డ ఏడు మృతదేహాలు కూడా అంతకు ముందు కుకీలు అపహరించుకువెళ్లిన వారివేనంటున్నారు. ఇంఫాల్ లోయలోని అయిదు జిల్లాల్లో మెయితీల ప్రభావం ఎక్కువ. అక్కడ ఆందోళనకారులు ఎన్నికల అధికారి కార్యాలయాన్ని కూడా ఆక్రమించారు. ఇంటర్నెట్ సదుపాయం నిలిపివేస్తే సమస్య పరిష్కారం అవుతుందన్న ప్రభుత్వ ఆలోచన కేవలం భ్రమే. దీనివల్ల అందవలసిన సమాచారం అందకుండా పోతోంది. ఇది అదనపు సమస్యలకు దారి తీస్తోంది. మణిపూర్ హింసాకాండ చెలరేగుతుంటేనే బీజేపీకి ప్రయోజనం అన్న ఆరోపణలూ వస్తున్నాయి. కనీసం వీటిని ఖండించడానికైనా మోదీ ప్రభుత్వంలో కదలిక కనిపించడం లేదు. మణిపూర్లోని వివిధ పక్షాలతో సంప్రదించాలని, ఆ తరవాత ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం నిర్వహించి పరిస్థితి అదుపు చేయడానికి ఏం చేయాలో నిర్ణయించాలని ప్రతిపక్షాలు, రాజకీయ విజ్ఞులు, నిపుణులు విజ్ఞప్తిచేసినా మోదీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. నవంబర్ పార్లమెంటు సమావేశాలు మొదలయ్యే లోగా అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తే పరిస్థితి సానుకూలంగా మారుతుందన్న సూచననూ మోదీ సర్కారు ఖాతరు చేయడంలేదు. ప్రతిపక్ష పార్టీలు సాధారణంగా ఏ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించినా విమర్శిస్తాయి. కానీ మణిపూర్ లో మాత్రం అసమర్థ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ను తొలగించి రాష్ట్రపతి పాలన విధించాలని ప్రతిపక్షాలు కోరుతున్నా మోదీ మౌనమే సమాధానం అన్నట్టుగా ఉంది. కేంద్ర ప్రభుత్వం చేసిందల్లా పౌరుల మీద జరిగిన మూడు కేసుల దర్యాప్తు బాధ్యతను జాతీయ దర్యాప్తు సంస్థకు అప్పగించడమే. మెయితీలు ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నా కేంద్రం మాత్రం నిమ్మకు నీరెక్కినట్లే వ్యవహరిస్తోంది.

# దశాబ్దపు తెలంగాణలో ఏం సాధించాం?

- గత సర్కారులో ఉద్యమకారులకు అన్నింటా అన్యాయం
- తాజాగా తెలంగాణ సాంస్కృతిక రథ సారథి గా గద్దర్ కుమార్తె
- అధికారిక రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం "
- పదివేలకు పైగా కొత్త ఉపాధ్యాయులకు ఉద్యోగాలు
- .ఎనిమిది వేలకు పైగా గ్రూప్ 4 ఉద్యోగాలు
- పట్టాలెక్కిన ఉద్యోగుల పదోన్నతులు




డాక్టర్. ఎస్. విజయ భాస్కర్,
9290826999

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం గడిచిన తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి అన్యాయం జరిగిందని అనేక మంది ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు, పోరాటాలు చేసి జైళ్లకు పోయిన వారికి కాకుండా ఉద్యమంతో ఏ మాత్రం సంబంధం లేని వారికి పదవులు అధికారం దక్కుతున్నాయని అనేక మంది ఆవేదన వ్యక్తం చేశారు.రేవంత్ సర్కార్ వచ్చిన తర్వాత అసలైన తెలంగాణ వాదులకు న్యాయం జరుగుతుంది.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం గొంగళి ఏసుకొని గజ్జె కట్టి ఊరు ఊరు తిరిగి ప్రజలను జాగృతం చేసిన గద్దర్ కూతురుకు తెలంగాణ సాంస్కృతిక రథ సారథి గా నియమించడం తెలంగాణ వాదులందరూ హర్షించదగ్గ విషయం.తెలంగాణ కవులకు రచయితలకు కళాకారులకు దక్కిన గౌరవం గా భావిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్ర గీతం " జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం " అనే గీతాన్ని రాష్ట్ర గీతంగా అధికారికంగా ప్రకటించారు.గత దశాబ్ద కాలంగా లేని, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ప్రతి వేదిక మీద విన్పించి ఎంతో మంది ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం లో పాల్గొనేలా చేసిన " జయ జయయే తెలంగాణ జననీ జయకేతనం " అనే గీతానికి, తెలంగాణ రాష్ట్ర కవులకు, కళాకారులకు దక్కిన గౌరవం గా భావిస్తున్నారు. అన్ని భాషలలో రాసిన ప్రతిజ్ఞ కవి పేరు గతంలో ఎక్కడ కన్పించేది కాదు.ఇప్పుడు ప్రతి పుస్తకంలో నల్లగొండ జిల్లా కవి పైడి మర్రి వేంకట సుబ్బారావు కన్పిస్తుంది. పదివేలకు పైగా కొత్త ఉపాధ్యాయులకు ఉద్యోగాలు దక్కాయి.ఎనిమిది వేలకుపైగా గ్రూప్ 4ఉద్యోగాలు వచ్చాయి.తెలంగాణ లో దాదాపు 50 వేల మంది దాకా ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు పొందడం జరిగింది.గత మూడు దశాబ్దాలుగా కోర్టు కేసులతో సతమతమవుతూ మూడు,నాలుగు సార్లు ముఖ్యంగా శాసన మండలి ఎన్నికల సందర్భంగా వచ్చిన జీ.వో లతో పరిష్కారం కాని భాష పండితుల ఉన్నతీకరణ సమస్య సుప్రీంకోర్టు లో కేసు డిస్మిస్ కావడం తో దాదాపు పదివేల మంది దాకా భాషోపాధ్యాయులకు,పిఈటీ లకు పదోన్నతులు దక్కాయి.తెలంగాణ పాఠ్యపుస్తకాలలో తెలంగాణ కవులకు, రచయితలకు స్థానం దక్కింది.ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలల పేరిట కుల మతాలకు అతీతంగా ( ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ అందరికీ) నాణ్యమైన విద్యను అందించడానికి రెసిడెన్షియల్ పాఠశాలలు స్వంత భవనాలలో నిర్మించాలనుకోవడం చారిత్రాత్మక నిర్ణయం.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం నీరు, నియామకాలు, నిధుల కోసం జరిగింది.సమైక్య రాష్ట్రంలో తెలంగాణ భాష, యాస లకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార, వ్యవహారాలు, పండుగ, పసందులకు చిన్న చూపు చూడటం జరిగింది.ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ ఉద్యోగాలను పట్టించుకోకుండా సకల జనుల సమ్మె, మిలియన్ మార్చ్, వంటావార్పు, రైలు రోకో, బతుకమ్మ లాంటి నిరసన కార్యక్రమాలు నిర్వహించి ఉద్యమ కాంక్షను వ్యక్తం చేశారుతెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడిచాయి. తెలంగాణ దశాబ్ది వేడుకలను 20 రోజుల పాటు పండుగ వాతావరణం లో నిర్వహించడానికి అధికార, ప్రతిపక్ష పార్టీలు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల కమిటీలను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున నిర్వహించారు.

**సాధించిన విజయాలు:-**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ భాష, యాస కు చిన్న చూపు చూడటం జరిగింది.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ భాష, యాస లకు పట్టాభిషేకం కట్టడం జరిగింది. సినిమాలలో విలన్ లకు, పని మనుషులకు మాత్రమే వాడిన భాష,యాస ఇప్పుడు హీరో, హీరోయిన్లకు ఉపయోగిస్తున్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార, వ్యవహారాలు, పండుగ, పసందులకు చిన్న చూపు చూడటం జరిగింది.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార, వ్యవహారాలు, పండుగ, పసందులకు మంచి రోజులు వచ్చాయి. తెలంగాణ రాష్ట్రంలోని పాఠ్య పుస్తకాలలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార, వ్యవహారాలు, పండుగ, పసందులకు స్థానం కల్పించారు.తెలంగాణ కవుల, రచయితల రచనలకు పుస్తకాలలో అవకాశం కల్పించబడటం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని బోనాలను రాష్ట్ర పండుగగా గుర్తించి పండుగకు ప్రభుత్వం సెలవు దినం గా ప్రకటించింది.సదర్ పండుగను రాష్ట్ర పండుగగా తెలంగాణ రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. తెలంగాణ ఏర్పడితే కరెంట్ కోతలు, నీటి ఎద్దడితో కొట్టుమిట్టాడుతారని ఏవేవో భయ పెట్టడం జరిగింది.వారి అంచనాలను తారు మారు చేస్తూ 24 గంటల కరెంటు, మిషన్ భగీరథ,మిషిన్ కాకతీయ తో నీటి సమస్యలు పరిష్కరించుకోవడమే కాకుండా తెలంగాణ లోని 33 జిల్లాలలో అన్ని గ్రామాల్లో చెరువులు, బావులు నీళ్ళతో నిండి పంట పొలాలు పచ్చగా నిగనిగలాడుతూ కన్పిస్తున్నాయి.తెలంగాణ కోసం పాటలను పాడి తెలంగాణ పై ప్రజలకు జాగృతం చేసిన కళాకారులకు తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభ్యులుగా,శాసన మండలి సభ్యులు గా, వివిధ కమిటీలకు ఛైర్మన్ లుగా నియమించారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన వారికి నామినేటెడ్ పోస్టులు దక్కాయి.ప్రముఖ పేద, బడుగు, బలహీన వర్గాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు కే.జి నుండి పి.జి.ఉచిత విద్యలో భాగంగా గురుకులాలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. ప్రభుత్వ బడులు శిథిలావస్థకు చేరుకున్న వాటికి నూతన భవనాలు నిర్మించారు.ప్రభుత్వ పాఠశాలల్లో 2022-23 విద్యాసంవత్సరం నుండి ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన ప్రారంభించడం వలన ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులతో కిక్కిరిసి కన్పిస్తున్నాయి.ప్రభుత్వ పాఠశాలలలో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు, ఉచిత పాఠ్య,నోటు పుస్తకాలు, ఉచితంగా యూనిఫాంల పంపిణీ, ఉచితంగా మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించడం వల్ల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు ఆకర్షితులవుతున్నారు.వితంతు పెన్షన్, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ సౌకర్యం గర్భిణీ స్త్రీలకు బీమా పథకాలు, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కులాలకు, బ్రాహ్మణులకు, రెడ్డిలకు, వైశ్యులకు ఆత్మగౌరవ భవనాలు ఏర్పాటు చేసుకోవడానికి భూములను, ఆర్థిక సహాయం అందిస్తున్నారు.ఈ విధంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసి ప్రజలకు అందిస్తున్నారు.ప్రయివేట్ సెక్టార్ లలో ఐ.టి., కంప్యూటర్ రంగాలలో అనేక ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయి.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎన్నెన్నో కలలు కన్న వారికి నిరాశ, నిస్పృహలు మిగిలాయి.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ముఖ్య నినాదం నియామకాలు. నిరుద్యోగ యువత తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడగానే ఎంతో ఆనంద పడ్డారు.నిరుద్యోగులందరికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని కోటి ఆశలతో ఎదురు చూశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఉద్యోగ నియామకాలు చేయడానికి గ్రూప్ 1, గ్రూప్ 11, గ్రూప్ 111, గ్రూప్ 4 జూనియర్ లెక్చరర్స్, డిగ్రీ లెక్చరర్స్, పాలిటెక్నిక్ లెక్చరర్స్, గురుకుల పాఠశాలల టీచర్లు, లెక్చరర్స్, అసిస్టెంట్ సివిల్ ఇంజనీర్లు, డాక్టర్లు, పోలీసు కానిస్టేబుల్, ఎస్.ఐ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసింది.కొన్ని నియామాల కోసం పరీక్షలను నిర్వహించింది.గ్రూప్ 4, కానిస్టేబుల్, సబ్ ఇన్స్పెక్టర్, రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయుల, జూనియర్, డిగ్రీ కళాశాల రెసిడెన్షియల్ ఉపన్యాసకుల, సివిల్ ఇంజనీరింగ్ పోస్టులను భర్తీ చేశారు.గ్రూప్ 1, గ్రూప్ 3 పరీక్షలు ముగిసి ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు.గ్రూప్ 2 పోస్టుల కోసం డిసెంబర్ లో పరీక్షలు నిర్వహించనున్నారు. రేవంత్ సర్కార్ వచ్చిన తర్వాత పోటీ పరీక్షలకు ఎలాంటి కోర్టు కేసులు లేకుండా పూర్తి చేయడం చారిత్రాత్మక విజయంగా భావిస్తున్నారు.

పరిష్కారం కాని ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు:- తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో ఎంతో ముందు ఉండి పోరాడిన ఉపాధ్యాయుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని ఉద్యోగ , ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఐదు డి.ఏ లకు ఒకే ఒక్క డి.ఏ విడుదల చేయడం ఉద్యోగ, ఉపాధ్యాయులకు నిరాశ , నిస్పృహలకు గురి చేసింది.పి.ఆర్సీ గడువు ముగిసి సంవత్సరం గడిచిన ఇప్పటికి పి.ఆర్సీ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర మంత్రులు వివిధ సమావేశాలలో తెలంగాణ లో ప్రజా పాలన అని త్వరలో ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం అవుతాయని అంటుండడంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు పెండింగ్ లో ఉన్న నాలుగు డి.ఏ లు త్వరగా విడుదల చేసి పి.ఆర్సీ ని ప్రకటిస్తారనే ఆశతో ఎదురు చూస్తున్నారు.నగదు రహిత ఆరోగ్య కార్డులను ఉద్యోగ, ఉపాధ్యాయులకు, విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయులకు వారిపై ఆధారపడిన వారికి జారీ చేస్తామని స్వయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్రకటించడం తో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్రంలోని 10 జిల్లాలను 33 జిల్లాలుగా మార్చడం ఉద్యోగ, ఉపాధ్యాయ సర్దుబాటు ప్రక్రియ లో భాగంగా 317 జీ.వో తీసుకొని వచ్చి జూనియర్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు మారుమూల ప్రాంతాలకు కేటాయించడం వలన తమ స్థానికతను కోల్పోయామని ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్పౌజ్ కేసులు, వికలాంగుల కేసులు, పరస్పరం బదిలీలు కోరుకునే వారికి తెలంగాణ కేబినెట్ మంత్రులు బి.సి.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ఐ.టి.శాఖ మంత్రి శ్రీధర్ బాబు మొదలైన వారు 317 జీ.వో పై పూర్తి సమాచారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి సమర్పించారు. బి.ఇడి.,డి.ఇడి,పండిత శిక్షణ పూర్తి చేసిన వేలమంది నిరుద్యోగ ఉపాధ్యాయులకు డి.ఎస్సీ కోసం టెట్ పరీక్ష నిర్వహించి ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేశారు.

**రెండవ సారి టెట్ పరీక్ష**

నోటిఫికేషన్ విడుదల చేసి పరీక్ష ఫీజును తగ్గించారు.గతంలో టెట్ పరీక్ష కోసం ఫీజు చెల్లించి ఎక్కువ మార్కుల కోసం రెండవసారి టెట్ పరీక్ష కోసం దరఖాస్తు చేసే వారికి పరీక్ష ఫీజు నుండి మినహా ఇంపు ఇవ్వడం నిరుద్యోగ ఛాత్రోపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.317 జీ.వో బాధితులకు, స్పౌజ్ ఉద్యోగ ఉపాధ్యాయులకు, వికలాంగులకు, పరస్పరం బదిలీలు కోరుకునే వారికి త్వరలో తీపి కబురు వస్తుందని ఆశతో ఎదురు చూస్తున్నారు.ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కేబినెట్ కమిటిని నియమించడం వలన త్వరలో తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పూర్తి నమ్మకం తో ఉద్యోగ, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయులు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఊబకాయం మానవాళికి పెను శాపం !


ప్రపంచవ్యాప్తంగా గడిచిన నాలుగు దశాబ్దాల్లో ఊబకాయుల సంఖ్య రెట్టింపు అవుతుండటం అత్యంత ఆందోళనకరమైన విషయం.ఎందుకంటే ఇలా మానవాళి ఓ పద్ధతి పాడు లేకుండా ఇష్టానుసారం తమ ఒళ్ళును పెంచుకుంటూపోతే మాత్రం ప్రాణాంతకర వ్యాధులు అయిన గుండె జబ్బులు మరియు టైపు - 2 డయాబెటీస్ బారిన పడే అవకాశాలు మూడు రెట్లు అధికం అని ఎంతో అనుభవజ్ఞులు,తల పండిన డాక్టర్లు సైతం సెలవిస్తుండటాన్ని బట్టి స్థూలకాయం అనేది మానవాళి జీవితాలను ఎంతటి ప్రమాదకర పరిస్థితులలోకి నెట్టి వేస్తున్నదో మనం ఇట్టే ఊహించవచ్చు.ముఖ్యంగా జంక్ ఫుడ్స్ ను ఎక్కువగా తీసుకుంటుండటం,వేళ కానీ వేళల్లో భోజనానికి ఉపక్రమించడం,తాము చేసే పనిలో పూర్తిగా నిమగ్నం అయ్యి, పీకలదాకా కూరుకుపోయి భోజనాన్ని సైతం వాయిదా వేయడంతో పాటు,ఎడాపెడా చిరు తిండ్లు అంటే బిస్కెట్లు,స్నాక్స్,మిక్చర్, ఐస్ క్రీమ్స్,సమోసా వంటి వాటిని తీసుకుంటూ ఉండటం మూలాన మన శరీరం అదుపుతప్పి కొలెస్ట్రాల్,కొవ్వు శాతం మన శరీరంలో పెరిగిపోయి అధిక బరువు మనకు సంప్రాప్తించే ఆనారోగ్య పరిస్థితులు ప్రస్తుత సమాజంలో ఎక్కువగా పొడచూపుతుండటం ఎంతైనా కడు బాధాకరనైన,శోచనీయమైన విషయం.ఒక విధంగా చెప్పాలంటే ప్రస్తుత పరిస్థితుల్లో ఊబకాయం,స్థులకాయం అనేది మానవాళికి ఓ పెను శాపంగా పరిణమించింది అనే మాట సత్య దూరం కాదు.అందులో భాగంగా పరిస్థితులు అనేవి ఎంతటి దారుణ,దయనీయ పరిస్థితుల్లోకి నెట్టివేయబడిందో అనే విషయానికి వస్తే ప్రతి ముగ్గురు ఊబకాయుల్లో ఇద్దరి మరణాలకు గుండె జబ్బులే ప్రదాన కారణమని ఇటీవల ఓ ఆద్యయనం తెలియజేసింది అంటే ఊబకాయం అనేది మానవాళి జీవితాలను ఏ స్థాయిలో ఆడుకుంటుందో,ఏ తరహాలో వారిని ప్రాణాపాయ స్థితిలోకి నెట్టి వేస్తున్నదో తెలుసుకుంటుంటేనే మన గుండెలు,హృదయాలు ఒక్కసారి గా జలదరించడంతో పాటు,బరువెక్కుతాయి,అంతేకాదు మన శరీరానికి సైతం ఒక్కసారిగా తీవ్ర ఆందోళనతో ముచ్చెమటలు పట్టడం తథ్యం.ఇక ముఖ్యంగా స్థులకాయుల్లో పొడచూపే జబ్బుల విషయానికి వస్తే గుండె వైఫల్యం,కొవ్వు పేరుకుపోవడం,రక్తం గడ్డ కట్టడం,గుండె కొట్టుకోవడంలో అసమతుల్యత వంటి ప్రమాదాలు ఎల్లవేళలా మన వెన్నంటి వుంటాయని ఓ పేరు మోసిన సర్వే సంస్థ వారు తమ అభిప్రాయాన్ని కుండలు బద్దలు కొట్టినట్లు తెలియజేయడంతో ఖచ్చితంగా మనమంతా స్థులకాయాన్ని తక్కువ అంచనా వేయడానికి వీలులేదని,ఆ విషయంలో ఏమరుపాటు ఏ మాత్రం తగదనే చేదు వాస్తవాన్ని వీలయినంత త్వరగా ప్రతి ఊబకాయుడు గ్రహించి సత్వరమే తన హెవీ బాడీని,భారీ శరీర ఆకృతిని తగ్గించుకునే దిశగా చాలా తీవ్ర కసరత్తు చేయక తప్పదు కాక తప్పదు. లేకపోతే ఊబకాయులకు,స్థులకాయులకు ప్రాణగండం అనేది నిత్యం వారి వెన్నంటే పొంచి ఉంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

- బుగ్గన మధుసూదనరెడ్డి, 9000369660

# త్వరలో భారత పర్యటనకు రష్యా అధ్యక్షుడు పుతిన్

**● ఈమేరకు ప్రకటించిన క్రెమ్లిన్ ● షెడ్యూల్ ఫిక్స్ చేయడానికి మాస్కో-న్యూ ఢిల్లీ చర్చిస్తున్నాయని ప్రకటన**

మాస్కో : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలో భారత్ సందర్శిస్తారని క్రెమ్లిన్ ఈ రోజు తెలిపింది. మాస్కో-న్యూఢిల్లీలు షెడ్యూల్ ఖరారు చేసేందుకు పనిచేస్తున్నట్లు వెల్లడించింది. పుతిన్ తన పర్యటనలో ప్రధాని నరేంద్రమోడీని కలవనున్నారు. అక్టోబర్ చివరలో బ్రిక్స్ సదస్సులో ఇరువురు నేతలు కలిశారు. ఈ పర్యటన సందర్భంగా పుతిన్‌ని భారత్‌లో పర్యటించాల్సిందిగా ప్రధాని మోడీ ఆహ్వానం పంపారు. రష్యా-ఉక్రెయిన్ సమస్యని ప్రస్తావిస్తూ.. శాంతియుత పరిష్కారాన్ని భారత్ విశ్వసిస్తుందని మోడీ పుతిన్‌కి తెలియజేశారు. "రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో తాము అన్ని వర్గాలతో టచ్‌లో ఉన్నాము. అన్ని వివాదాలను చర్చలతో పరిష్కరించుకోవాలనేది మా వైఖరి. వివాదానికి శాంతియుత పరిష్కారాలను మేము విశ్వసిస్తున్నాము. శాంతిని నెలకొల్పడానికి భారత్ ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుంది" అని ప్రధాని మోడీ అన్నారు. ఈ ఏడాది ప్రధానిగా మూడోసారి నరేంద్రమోడీ బాధ్యతలు చేపట్టిన తర్వాత రష్యా, ఉక్రెయిన్‌లో సందర్శించారు. ప్రధాని మోడీ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ శాంతి ప్రణాళికను మాస్కోకి పంపారు. అక్కడ పుతిన్‌తో దోవల్ సమావేశమయ్యారు. పుతిన్ భారత పర్యటనలో ఉక్రెయిన్ యుద్ధంలో శాంతి ప్రణాళిక ప్రముఖంగా ఉండే అవకాశం కనిపిస్తోంది.



# నేడు మహారాష్ట్ర.. ఝార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు


**● అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన ఎన్నికల సంఘం ● స్వస్థలాలకు వెళ్తోన్న ఓటర్లు ● ప్రత్యేక రైళ్లు.. బస్సులు నడుపుతున్న సంస్థలు●**

న్యూఢిల్లీః మహారాష్ట్ర, జార?ండ్‌లో బుధవారం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల సిబ్బంది ఈవీఎంలు తీసుకుని పోలింగ్ బూత్‌లకు తరలి వెళ్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాలకు ప్రత్యేక హెలికాప్టర్లలో సిబ్బందిని తరలిస్తున్నారు. ఇప్పటికే పోలింగ్ సిబ్బంది ఆయా ప్రాంతాలకు చేరుకున్నారు. ఇదిలా ఉంటే ఓటింగ్ శాతం పెంచేందుకు ఎన్నికల సంఘం తీవ్ర కసరత్తు చేస్తోంది. సెలబ్రిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు బుధవారం అన్ని సంస్థలు వేతనంతో కూడిన సెలవును ప్రకటించాయి. ఉద్యోగులు ఓటు వేసేందుకు తరలి రావాలని ఈసీ విజ్ఞప్తి చేసింది. మరోవైపు ఆయా ప్రాంతాల్లో ఉంటున్న మహారాష్ట్ర వాసులంతా ఓటు వేసేందుకు స్వస్థలాలకు తరలివెళు‌న్నారు. దీంతో రైళ్లు, బస్సులు, సొంత వాహనాలు కిక్కిరిసి వెళ్తున్నాయి. మరోవైపు ఇండియన్ రైల్వే కూడా ప్రత్యేక రైళ్లు నడుపుతోంది. మొత్తం దారులన్నీ మహారాష్ట్ర, జార?ండ్ వైపే వెళ్తున్నాయి. మహారాష్ట్రలో 288 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. బుధవారం ఒక్కరోజే ఒకే విడతలో పోలింగ్ జరుగుతోంది. ఇక జార?ండ్‌లో అయితే రెండు విడతల్లో పోలింగ్ జరుగుతోంది. మొత్తం 81 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. తొలి విడత నవంబర్ 13న 43 స్థానాలకు పోలింగ్ జరిగింది. మిగతా స్థానాలకు బుధవరం జరగనున్నాయి. ఎన్నికల ఫలితాలు మాత్రం నవంబర్ 23న విడుదల కానున్నాయి. ఇక ఎగ్జిట్స్ పోల్స్ మాత్రం ఓటింగ్ ముగిసిన తర్వాత వెలువడనున్నాయి.



# మణిపుర్‌లో శాంతికి రాష్ట్రపతి జోక్యం అవశ్యం

**● రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కోరిన ● ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే**



ఢిల్లీ: ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో కొంతకాలంగా మళ్లీ హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పాయని, వాటిని పునరుద్ధరించేందుకు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కోరారు. ఈ మేరకు ఆయన రెండు పేజీల లేఖ రాశారు. మణిపుర్‌లో మానవహక్కుల ఉల్లంఘన జరుగుతోందని ఫిర్యాదు చేశారు. ప్రజల జీవితాలకు రక్షణ కల్పించేందుకు వెంటనే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మణిపుర్‌లో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనల కారణంగా ఇప్పటివరకు మహిళలు, చిన్నారులు సహా 300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. లక్షలాది మంది రోడ్డున పడ్డారన్నారు. కేవలం రాష్ట్రపతి జోక్యం చేసుకుంటేనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని, మళ్లీ మణిపుర్ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించగలుగుతారని లేఖలో పేర్కొన్నారు.

**మణిపుర్ సీఎం రాజీనామా చేయాల్సిందే: ఇరోమ్ షర్మిల** రాష్ట్రంలో శాంతిభద్రతలు పునరుద్ధరించడంలో సీఎం బీరేన్ సింగ్ విఫలమయ్యారని పౌరహక్కుల నేత, మణిపుర్ ఉక్కు మహిళ ఇరోమ్ షర్మిల ధ్వజమెత్తారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులకు బాధ్యత వహిస్తూ.. వెంటనే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని, ఇక్కడ సమస్యల పరిష్కారం కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఓ జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించాల్సిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. మరోవైపు కేంద్రం తీరును కూడా ఆమె తప్పుబట్టారు. మూడో సారి ఎన్నికైన తర్వాత ప్రధాని మోదీ అన్ని రాష్ట్రాల్లోనూ పర్యటిస్తున్నారని, కానీ, మణిపుర్ ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధాని.. అన్ని రాష్ట్రాలను సమాన దృష్టితో చూడాలన్నారు. మోదీ జోక్యం చేసుకుంటేనే మణిపుర్ సంక్షోభానికి పరిష్కారం లభిస్తుందని చెప్పారు.



# మహారాష్ట్రలో హైడ్రామా

**● ఎన్నికలకు ముందు డబ్బు పంపిణీ వివాదం ● భాజపా ప్రధాన కార్యదర్శి డబ్బు పంపిణీ చేస్తున్నారని ఆరోపణలు ● కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో వీడియో షేర్**

ముంబయి: మహారాష్ట్ర ఎన్నికలు బుధవారం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అధికార, ప్రతిపక్షాల నడుమ హైడ్రామా నడిచింది. ఎన్నికలకు కొన్ని గంటల ముందు పాల్ఘర్ జిల్లాలోని విరార్ ప్రాంతంలో ఉన్న ఓ హోటల్‌లో మంగళవారం భారతీయ జనతా పార్టీ(%దీభీ%) నాయకులు ప్రజలకు డబ్బు పంపిణీ చేస్తున్నారని ప్రాంతీయ బహుజన్ వికాస్ అఘాడీ పార్టీ ఆరోపించింది. నాలసోపరా నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న భాజపా అభ్యర్థి రాజన్ నాయక్‌కు ఓటు వేయాలని కోరుతూ భాజపా ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి వినోద్ తావ్డే, మరికొందరు నాయకులు ప్రజలకు డబ్బు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొంది. నేతలు డబ్బు పంచుతుండగా తమ పార్టీ నేతలు వారిని అడ్డుకున్నారని, వారు ఏర్పాటు చేసుకున్న వేదిక వద్ద నగదు, పార్టీ డైరీలతో కూడిన కవర్లు లభ్యమయ్యాయని బహుజన్ వికాస్ అఘాడీ వెల్లడించింది. దానికి సంబంధించిన వీడియోను కాంగ్రెస్ (%జశీఅస్త్రతీవం%) పార్టీ సోషల్ మీడియాలో షేర్ చేసింది. "ఎన్నికలను ప్రభావితం చేయడానికి భాజపా డబ్బులు పంచుతోంది. పార్టీ అధినేతలు కూడా ఇందులో పాల్గొంటున్నారు. వీరిపై ఎన్నికల కమిషన్ తగిన చర్యలు తీసుకోవాలి" అంటూ రాసుకొచ్చింది. కాగా బహుజన్ వికాస్ అఘాడీ, కాంగ్రెస్ చేసిన ఆరోపణలను భాజపా కొట్టివేసింది. ఎన్నికల వేళ తమ ప్రతిష్టను దిగజార్చడానికి ప్రతిపక్షాలు చేస్తున్న రాజకీయ స్టంట్‌గా దీనిని అభివర్ణించింది. ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించు క్రమంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసుకున్నామని.. ప్రతిపక్షాలు డబ్బు కట్టలతో అక్కడికి వచ్చి వీరంగం సృష్టించాయని భాజపా ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే అన్నారు. ఈ విషయంపై ఎన్నికల కమిషన్ విచారణ జరిపి వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని కోరారు. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి(ఎంవీఏ) అనూహ్య ఫలితాలు సాధించింది. 48 సీట్లలో ఎంవీఏ 30 స్థానాలను గెలుచుకోగా, అధికార మహాయుతి 17 సీట్లు సాధించింది. బుధవారం జరగనున్న ఎన్నికల్లో మళ్లీ అధికారం దక్కించుకోవాలని ప్రతిపక్షాలు ఎదురు చూస్తున్నాయి. అధికారం చేజారకుండా ఉండేందుకు మహాయుతి వేగంగా పావులు కదుపుతోంది. బుధవారం మహారాష్ట్రలో ఒకే విడతలో భాగంగా మొత్తం 288 నియోజకవర్గాలకు, ఝార?ండ్‌లో రెండో విడతలో భాగంగా 38 నియోజకవర్గాలకు పోలింగ్ జరగనుంది. 23వ తేదీన కౌంటింగ్ జరగనుంది.

# నాపై అసత్య ప్రచారానికి రూ.500 కోట్లు ఖర్చు

**● భాజపాపై ఝార్ఖండ్ సీఎం ఆరోపణలు**



రాంచీ: తనపై అసత్య ప్రచారం చేసేందుకు భాజపా భారీ మొత్తంలో డబ్బులు ఖర్చు పెడుతోందంటూ ఝార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజల్లో విద్వేషాన్ని రగిల్చేందుకు తీవ్రంగా యత్నిస్తోందని అన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాజపా తనపై చేసిన ఆరోపణలపై సీఎం 'ఎక్స్' (ట్విటర్) వేదికగా స్పందించారు. "ప్రజల్లో నాపై విద్వేషాన్ని వ్యాప్తి చేసేందుకు కాషాయ పార్టీ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. అందుకు రూ.500 కోట్లు ఖర్చు చేస్తోంది. ప్రజల మధ్య ద్వేషాన్ని రగిల్చి రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకోవడంలో ఆ పార్టీ దిట్ట. రాష్ట్రంలోని సంకీర్ణ ప్రభుత్వం గురించి బూటకపు ప్రచారం చేసేందుకు రూ.కోట్లు ఖర్చు చేసి 9 వేలకు పైగా వాట్సప్ గ్రూప్‌లను సృష్టించింది. కానీ, నేను ఝార?ండ్‌కు చెందిన బిడ్డని. ఈ గడ్డపై ఇలాంటి సంస్కృతికి తావు లేదు. అటువంటి పనులు ఎప్పటికీ చేయలేను" అని హేమంత్ సోరెన్ పేర్కొన్నారు. "బిహార్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, బెంగాల్ నుంచి కొందరిని ప్రచారానికి తీసుకొచ్చింది. వారితో నాకు వ్యతిరేకంగా మాట్లాడించింది. ఓటర్లను ఆందోళనకు గురిచేసేందుకు ప్రయత్నించింది. ఇవన్నీ భాజపా జిమ్మిక్కులు. ఇందుకోసం ఒక్క నియోజకవర్గంలోనే రూ.కోటికి పైగా ఖర్చు చేసింది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చినవారు ప్రచారం చేయకుండా అసత్యాలు మాట్లాడారు. ఎన్నికల బాండ్లు, నకిలీ ఔషధాలు, నకిలీ వాక్సిన్లతో మేము ప్రజల జీవితాలతో ఆడుకోలేదు" అంటూ భాజపాపై ఆరోపణలు చేశారు. కాగా.. ఝార?ండ్‌లో తొలివిడత పోలింగ్ ముగిసిన సంగతి తెలిసిందే. మొత్తం 81 స్థానాలు ఉండగా.. తొలివిడతలో భాగంగా ఇటీవల 43 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. మరో 38 సీట్లకు నవంబరు 20న పోలింగ్ జరగనుంది. వీటిలో 18 సీట్లలో ఫలితాలను సంతాల్ గిరిజనులే తేలుస్తారు. జేఎంఎంకు ఈ ప్రాంతం కంచుకోట కావడంతో పాటు ఈసారి రక్త సంబంధీకుల మధ్య పోటీ నెలకొనడం ఆసక్తికరంగా మారింది.

## అభిరుచి, ఆలోచనలను అవకాశాలుగా మార్చుకోవాలి

**కల్ట్ ఫిట్ సంస్థ వ్యవ స్థాపకుడు రిషబ్ తెలంగ్**




హైదరాబాద్ : తమ అభిరుచి, సరి వ్యాపార అవకాశంగా మార్చుకుని ముందుకు సాగాలని కల్ట్ ఫిట్ సంస్థ వ్యవ స్థాపకుడు రిషబ్ తెలంగ్ అన్నారు. దేశంలోని యువ మేధావులను రెడ్బుల్ బేస్ మెంట్ ఇండియా ఫినాలే కార్యక్రమం ఏకతాటిపైకి తీసుకొచ్చిందని పేర్కొన్నారు. ఆయన ప్రసంగిస్తూ సరి కొత్తగా ఆలోచిస్తే ఒక ఆవిష్కరణకు పునాది పడినట్లేనని చెప్పారు. మైక్రో సాఫ్ట్ ఇండియా ప్రిన్సిపల్ ఏఐ అడ్వకేట్ వినాయక్ హెగ్డే మాట్లాడుతూ, ఏఐ ఆధారిత ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. ఇటీవల హైదరాబాద్ నాలెడ్జి సిటీలోని 'టీహబ్' ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో రెండు గ్రూపులను విజేతలుగా ప్రకటించారు. నిపుణులైన న్యాయనిర్ణేతలు విజేతలను ఎంపిక చేశారు. అద్భుతమైన ఆలోచన ఉన్న రెండు జట్లను విన్నర్-1, విన్నర్-2గా ఎంపిక చేశారు. అందులో విజేత-1గా జయ్యాన్ దలాల్, తేజస్ తరుణ్ తో కూడిన గ్రూపు నిలిచింది. వారి ఐడియా-గైడెడ్ ఏరియల్ ట్రాక్ ఇన్స్ పెక్షన్(జీఏటీఐ), రెండవ విజేత-2గా కొల్లిపరనాగ సమన్విత, రుద్రరాజు హేమంత్ వెంకటసాయి వర్మ వారి ఐడియా-స్కిలే షేర్ పేరిట రూపొందించిన అద్భుతమైన ఆలోచనకు విజేతలుగా నిలిచారు. అద్భుత మైన ఈ ఆలోచనలు ఉన్న రెండ్లు జట్లు వరల్డ్ ఫైనల్-24 కోసం జపాన్ లోని టోక్యో వెళ్లాల్సి ఉంటుందని, 2 నుంచి 6 వరకు టోక్యోలో ప్రపంచ గ్రాండ్ పినాలేలో భారత్ తరపున ప్రాతినిధ్యం వహిస్తారని నిర్వాహకులు తెలిపారు.

# ఇరాన్ అణుస్థావరాలపై దాడి చేశాం

**● అణు పరికరాల సరఫరా కేంద్రం ధ్వంసం ● పార్లమెంటులో వెల్లడించిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు**



ఇరాన్ం ఇరాన్ అణు కార్యక్రమంలో భాగంగా కీలక పరికరాలు తయారుచేసే స్థావరాలపై తాము అక్టోబర్‌లోనే దాడి చేసినట్లు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అంగీకరించారు. ఈవిషయాన్ని ఆయన దేశ పార్లమెంట్‌లో వెల్లడించారు. తాము వాటిని ధ్వంసం చేసినా.. ఇజ్రాయెల్ అణు కార్యక్రమం ఆగలేదని ఆయన పేర్కొన్నారు. ఇక ఏప్రిల్‌లో తాము చేసిన దాడిలో టెహ్రాన్ చుట్టూ మోహరించిన మూడు ఎస్-300 బ్యాటరీలను ధ్వంసం చేశామని నెతన్యాహు తెలిపారు. మరో మూడు బ్యాటరీలు ఆ దేశం వద్ద మిగిలిఉండగా.. అక్టోబర్‌లో చేసిన దాడిలో వాటిని కూడా ధ్వంసం చేశామన్నారు. అదే సమయంలో క్షిపణుల్లో వాడే ఘన ఇంధన తయారీ కేంద్రాన్ని కూడా పేల్చేశామన్నారు. వీటికి ఇరాన్ ప్రతి దాడులు చేస్తుందని అంచనావేసి అవసరమైన ప్రతిస్పందనను ఇజ్రాయెల్ సిద్ధం చేసింది. "ఇరాన్ అణు కార్యక్రమాన్ని పట్టించుకోకపోతే.. మిగిలిన సమస్యలు మొత్తం పునరావృతం అవుతాయి. ఇరాన్ ముసుగు సంస్థలు మరోసారి బలోపేతమై.. ఇజ్రాయెల్‌పై దాడులకు దిగుతాయి" అని నెతన్యాహు పేర్కొన్నారు. అందుకే ఇరాన్.. అణుసామర్థ్యాన్ని సంతరించుకోకుండా చూడటం చాలా ముఖ్యం అని చెప్పారు.

**ట్రంప్ వచ్చాక చూస్తాం..** వాషింగ్టన్‌లో అధికారంలోకి వచ్చే కొత్త ప్రభుత్వంతో కలిసి.. ఇరాన్ అణుస్థావరాలు, ఇతర ముప్పులపై దాడి చేసే సామర్థ్యాలను పరీక్షిస్తామని నెతన్యాహు వెల్లడించారు. ఏరకంగా దాడులు చేస్తాం, మా పాలసీ ఏమిటీ అనేది ఇప్పుడే బహిర్గతం చేయమని.. కొత్త అధ్యక్షుడు ఆఫీస్‌లోకి వచ్చేందుకు ఇంకా సమయం ఉందన్నారు. బైడెన్ పాలన చివరిరోజుల్లో అమెరికా నుంచి వచ్చే సూచనలన్నీ పాటిస్తామని కచ్చితంగా చెప్పలేమని వెల్లడించారు. బైడెన్ కార్యవర్గం చాలాసార్లు షరతులు విధించిందని నెతన్యాహు గుర్తుకుతెచ్చుకొన్నారు. "గాజాలోకి వెళ్లొద్దన్నారు.. ఖాన్ యూనిస్‌పై అడుగు పెట్టొద్దన్నారు. ఇలానే రఫాపై దాడులను తీవ్రంగా వ్యతిరేకించారు. ఒకవేళ అమెరికా మాటను కాదని వెళితే ఒంటరిగా పోరాడాల్సి ఉంటుందని బైడెన్ చెప్పారు. కీలక ఆయుధ సరఫరాలను ఆపుతామని కూడా హెచ్చరించారు. అన్నంత పని చేశారు" అని నెతన్యాహు అసంతృప్తిని వ్యక్తంచేశారు. తామే సొంతంగా పోరాడతామని అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్‌కు వెల్లడించినట్లు కూడా చెప్పారు.



# ఐక్యరాజ్య సమితిలో విజయసాయిరెడ్డి

న్యూఢిల్లీః వైసీపీలో కీలక నేత రాజ్యసభలో ఆ పార్టీ నాయకుడు అయిన వి విజయసాయిరెడ్డికి అరుదైన అవకాశం దక్కింది. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఉంది. అయినా సరే ఒక వైసీపీ ఎంపీకి గొప్ప ఛాన్స్ ని కేంద్రం ఇచ్చింది. ఐక్య రాజ్య సమితి 79వ సదస్సుకు హాజరయ్యే భారత ప్రతినిధి బృందంలో వివిధ పార్టీలకు కేంద్రం అవకాశం కల్పించింది. అందులో విజయసాయిరెడ్డి కూడా ఉండడం విశేషం. ఏపీలో రాజకీయ పరిణామాలు చూసినా లేక వైసీపీ ప్రస్తుతం ఉన్న పరిస్థితులు చూసినా విజయసాయిరెడ్డిని కేంద్రం ఈ విధంగా ఎంపిక చేసి పంపించడం అన్నది గ్రేట్ అనే అంటున్నారు. కేంద్రం వైసీపీకి ఈ విధంగా మంచి అవకాశం ఇవ్వడం పట్ల రాజకీయ చర్చ కూడా సాగుతోంది. ఇప్పటికి ముప్పయ్యేళ్ళ క్రితం అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు బీజేపీ వరిష్ట నేత అటల్ బిహారీ వాజ్ పేయ్ కి ఐక్య రాజ్య సమితికి ప్రాతినిధ్యం వహించే భారత బృందానికి లీడర్ గా ఎంపిక చేసి పంపించారు. అప్పట్లో అది పెద్ద వార్త. సంచలనం రేకెత్తించిచి కూడా. ఎందుకంటే అధికార పార్టీ తరపున ప్రాతినిధ్యం వహిస్తారు. కానీ నాయకత్వం విపక్ష పార్టీకి అప్పగించడం అంటే పీవీ రాజకీయ ధురీణకు ప్రతీక అని అంతా అనుకున్నారు. అదే సమయంలో అందరివాడుగా ఉన్న వాజ్ పేయ్ కి అది ఒక గౌరవంగా కూడా చెప్పుకున్నారు. కెనడాలో ప్రత్యేక నిబంధనలు అయితే ఆనాటి పరిస్థితిలను ఆ రాజకీయాలను ఆ నాయకులు ముందు పెట్టి పోలిక తేవడం కుదిరే వ్యవహారం కాదు కానీ విజయసాయిరెడ్డికి ఐక్య రాజ్యసమితికి వెళ్ళే భారత బృందంలో ఎంపిక చేసి పంపడం మాత్రం చూస్తే ఎన్డీయేకు వైసీపీ పట్ల ఇంకా కొంత సాఫ్ట్ కార్నర్ ఉందనే అనుకోవాలని అంటున్నారు ఇవన్నీ పక్కన పెడితే ఐక్య రాజ్యసమితి భద్రతామండలిని సందర్శించిన విజయసాయిరెడ్డి అంతకు ముందు జనరల్ అసెంబ్లీ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహాత్ముడు ప్రవచించిన శాంతి అహింస, ఐక్యత ప్రపంచానికి ఈ రోజుకీ ఆదర్శమైనది అని విజయసాయిరెడ్డి ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఐక్యరాజ్య సమితి 79వ సెషన్ లో విజయసాయిరెడ్డి పాల్గొన్నారు. ఆయనకు ఇది గొప్ప గౌరవం అని అంతా అంటున్నారు. ఏది ఏమైనా 2016 నుంచి రాజ్యసభలో సభ్యుడిగా ఉన్న విజయసాయిరెడ్డికి పార్లమెంట్ లో సీనియర్ నేతగా పేరుంది. పైగా వైసీపీకి సంబంధించి ఆయన చాలా కాలం పాటు పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్నారు. ప్రస్తుతం రాజ్యసభలో వైసీపీ పక్ష నాయకుడిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఈ చాన్స్ దక్కింది అని అంటున్నారు.

# విజయ్ మాల్యా, నీరవ్‌లను అప్పగించండి

**బ్రిటన్ ప్రధానిని కోరిన భారత ప్రధాని మోడీ**



రియో డి జనిరో: బ్రెజిల్ వేదికగా జరుగుతున్న జీ20 సదస్సు లో భాగంగా వివిధ దేశాల అధినేతలతో ప్రధాని మోదీ భేటీ అవుతున్నారు. ఆర్థిక నేరగాళ్లు విజయ్ మాల్యా, నీరవ్ మోదీలను భారత్‌కు అప్పగించాలని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తో జరిగిన సమావేశంలో మోదీ కోరారు. వారితో పాటు పన్ను ఎగవేత, మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న మధ్యవర్తి సంజయ్ భండారీని కూడా రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. తప్పుడు ఎల్‌వోయూలతో పంజాబ్ నేషనల్ బ్యాంక్ ను నీరవ్ మోదీ మోసగించిన వైనం 2018లో వెలుగుచూసింది. ఈ కేసును సీబీఐ, ఈడీ విచారిస్తున్నాయి. దర్యాప్తులో భాగంగా నీరవ్ ఆస్తుల్ని ఈడీ స్వాధీనం చేసుకుంది. 2018 డిసెంబర్‌లో నీరవ్ తమ దేశంలోనే నివసిస్తున్నాడని బ్రిటన్ ప్రభుత్వం భారత్‌కు తెలియజేసింది. దీంతో అతడిని అప్పగించాలని భారత్ విజ్ఞప్తి చేసింది. ఈ క్రమంలో 2019 మార్చిలో నీరవ్‌ను అక్కడి పోలీసులు అరెస్ట్ చేశారు. అతన్ని భారత్‌కు అప్పగించేందుకు ఈ ఏడాది బ్రిటన్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తనను భారత్‌కు అప్పగించే విషయాన్ని సవాలు చేస్తూ నీరవ్ దాఖలు చేసిన పిటిషన్‌ను అక్కడి కోర్టు కొట్టివేసింది. మరోవైపు విజయ్ మాల్యా భారత్‌లో రూ.9వేల కోట్ల మేరకు బ్యాంకు రుణం ఎగవేశాడు. ఈ కేసులో సీబీఐ ముంబయిలోని కోర్టులో దాఖలు చేసిన ఛార్జిషీట్ ప్రకారం లిక్కర్ కింగ్ విదేశాల్లో భారీగా ఆస్తులు కొనుగోలు చేసినట్లు పేర్కొంది. ఆ తర్వాత భారత్‌ను వీడి అతడు పారిపోయినట్లు తెలిపింది. ఈ ఆర్థిక నేరగాళ్ల అప్పగింత విషయంలో బ్రిటన్ ప్రభుత్వం తొలినుంచి సానుకూల వ్యాఖ్యలే చేస్తోంది. వారిని అప్పగించేందుకు అక్కడి ప్రభుత్వం ఆదేశించినప్పటికీ.. కొన్ని న్యాయపరమైన అంశాల వల్ల ఈ ప్రక్రియ 'క్లిష్టతరం'గా మారుతోంది. నేరారోపణలు ఎదుర్కొంటున్నవారు భారత్‌లో విచారణ ఎదుర్కోవాలని తామూ కోరుకుంటున్నామని బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ గతంలోనే స్పష్టంచేశారు. భారత్ నుంచి ప్రతిభ గల వ్యక్తులు రావడానికి తామెప్పుడూ ఆహ్వానం పలుకుతామని, అదే సమయంలో తమ న్యాయవ్యవస్థను ఉపయోగించుకొని భారతీయ చట్టాల నుంచి తప్పించుకోవాలనుకునే వారిని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ స్వాగతించబోమని వ్యాఖ్యానించారు.

# గాజాలో ట్రక్కుల్లోని ఆహార పదార్థాలు లూటీ!



గాజా: ఇజ్రాయెల్ దాడులతో గాజాలో దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సంక్షుభిత ప్రాంత ప్రజలకు అందిస్తున్న మానవతా సాయానికి తీవ్ర ఆటంకం కలిగింది. ఆహార సామగ్రిని తరలిస్తున్న ట్రక్కులను కొందరు దుండగులు హింసాత్మంగా లూటీ చేశారు. మొత్తం 109 ట్రక్కుల్లో ఆహార పదార్థాలు తరలిస్తుండగా.. డ్రైవర్లపై తుపాకీ ఎక్కుపెట్టి 97 ట్రక్కుల్లోని సరకును కాజేశారని యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ (ఆరోపించింది. శనివారం జరిగిన ఈ దాడిలో సహాయ సిబ్బందికి గాయాలయ్యాయని, ట్రక్కులు దెబ్బతిన్నాయని వెల్లడించింది."శాంతిభద్రతలు పూర్తిగా విచ్ఛిన్నమయ్యాయని మేం చాలాకాలంగా హెచ్చరిస్తున్నాం. కొద్దికాలంగా మా కాన్వాయ్‌లకు ఎలాంటి రక్షణ లేకుండా పోయింది. ఇజ్రాయెల్ అధికారులు చట్టపరమైన బాధ్యతలను విస్మరిస్తున్నారు" అంటూ తీవ్రంగా స్పందించింది. తక్షణ చర్యలు చేపట్టకపోతే.. గాజాలో తీవ్ర ఆహార కొరత ఏర్పడుతుందని ఐరాస ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. గాజాలో పనిచేస్తోన్న యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ ప్రతినిధి ఒకరు మీడియాతో మాట్లాడుతూ.. ఒక సంచిపిండి కోసం ప్రజలు కొట్టుకునే పరిస్థితులు నెలకొని ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. "గాజా లో పరిస్థితి భయంకరంగా ఉంది. క్షామం ముప్పు పొంచి ఉంది. సుమారు 10 లక్షల మంది ఆకలితో మరణించే ప్రమాదం ఉంది" అని ఇప్పటికే వరల్డ్ ఫుడ్ ప్రొగ్రామ్ హెచ్చరించింది. ఈ పరిస్థితుల్లో ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో సోమవారం 50 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఒక్క కుటుంబానికి చెందిన వారే 17 మంది ఉండటం గమనార్హం.

## అణ్వాయుధాల విస్తృత వినియోగానికి పుతిన్ గ్రీన్ సిగ్నల్

**ఉక్రెయిన్ యుద్ధంలో కీలక పరిణామం - అమెరికా నిర్ణయంతో రష్యా చర్య**



మాస్కోః ఉక్రెయిన్, రష్యాల మధ్య మరింత ఉద్రిక్తలు పెంచేలా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నిర్ణయం తీసుకున్నాడు. రష్యాలోని సుదూర లక్ష్యలను కొట్టేలా, సుదూర క్షిపణులను ఉపయోగించుకునేందు జో బైడెన్ ఉక్రెయిన్‌కి అనుమతి ఇచ్చారు. ఈ పరిణామం ఉక్రెయిన్ యుద్ధంలో సంఘర్షణ స్థాయిని పెంచింది. అయితే, ఈ నిర్ణయంపై రష్యా అధ్యక్షుడు పుతిన్ స్పందించాడు. తమపై ఎవరైనా ధాడికి దిగినట్లైతే అణ్వాయుధాలను విస్తృతంగా వాడేందుకు అనుమతి ఇచ్చారు. మంగళవారం దీనికి సంబంధించిన డిక్రీపై పుతిన్ సంతకం చేశారు. రష్యా-ఉక్రెయిన్‌పై దాడి చేసిన 1000 వ రోజు రష్యా నుంచి ఈ నిర్ణయం వచ్చింది. అంతకుముందు బైడెన్ అడ్మినిస్ట్రేషన్ కీలమైన విధాన మార్పు చేసింది. ఉక్రెయిన్ మొదటిసారిగా రష్యాలోని లక్ష్యాలను ఛేదించడానికి యూఎస్ తయారీ అణ్వాయుధ క్షిపణులను ఉపయోగించడానికి అనుమతించింది. మరో రెండు నెలల్లో డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు తీసుకునే సమయంలో బైడెన్ నుంచి ఈ నిర్ణయం వచ్చింది. మంగళవారం ఉక్రెయిన్‌ని ఓడించాలని రష్యా ప్రతిజ్ఞ చేసింది. ఉక్రెయిన్‌కి పాశ్చాత్య దేశాల మద్దతు తమపై ఎలాంటి ప్రభావం చూపించదని, ఆ దేశంపై సైనిక చర్య కొనసాగుతుందని క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ చెప్పారు.

## వివేకా హత్య కేసులో వైసీపీ ఎంపీ అవినాష్‌కి సుప్రీం నోటీసులు

**జైలుకు వెళ్లి సాక్షులను ప్రభావితం చేసేందుకు యత్నం చేసారని ఆరోపణలు**



న్యూఢిల్లీః తీవ్ర సంచలనం సృష్టించిన మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇందులో భాగంగా.. వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. వివేకానందరెడ్డి హత్యకేసులో అవినాష్ బెయిల్ రద్దు చేయాలంటూ వివేకా కుమార్తె సునీత దాఖలు చేసిన పిటిషన్ పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మసనం విచారణ జరిపింది. అవును... వైఎస్ వివేకా హత్యకేసులో అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్ పై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ ప్రారంభించారు. వివేకా హత్య కేసులో ఎనిమిదో నిందితుడిగా అవినాష్ రెడ్డి ఉన్నారని.. కేసు దర్యాప్తులో కీలకమైన వ్యక్తి అని ఈ సందర్భంగా లూథ్రా పేర్కొన్నారు! ఇదే సమయంలో... ఈ కేసులో అప్రూవర్ గా మారిన శివశంకర్ రెడ్డి కొడుకు చైతన్య రెడ్డి జైలుకు వెళ్లి బెదిరించాడని లూథ్రా.. ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు! ఇలా ఒక ప్రైవేటు డాక్టర్ గా ఉన్న వ్యక్తి జైలుకు వెళ్లి సాక్షులను ప్రభావితం చేయడానికి ప్రయత్నించారని.. డాక్టర్ చైతన్య జైలు నిబంధనలకు విరుద్ధంగా వెళ్లారని.. ఆయన రెగ్యులర్ గా వైద్య పరీక్షలు నిర్వహించే డాక్టర్ కాదని లూథ్రా కోర్టుకి తెలిపారు. ఈ నేపథ్యంలోనే అవినాష్ తో పాటు చైతన్య రెడ్డిని ప్రతివాదులుగా చేర్చాలని కోరారు. దీంతో... సునీత తరుపు న్యాయవాది లూథ్రా వాదనలను సమర్థించిన సీజేఐ ధర్మాసనం ఇద్దరినీ ప్రతివాదులుగా చేర్చడానికి అంగీకరించింది! దీంతో.. ఎంపీ అవినాష్ రెడ్డి, చైతన్య రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను మార్చి 3కు వాయిదా వేసింది. ఇదే సమయంలో... వివేకా హత్యకేసులో సునీత, నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి, సీబీఐ అధికారి రాంసింగ్ దాఖలు చేసిన పిటిషన్లపైనా సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. తమపై నమోదైన కేసులను క్వాష్ చేయాలని ఈ ముగ్గురూ సుప్రీంను ఆశ్రయించగా.. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం.. తదుపరి విచారణను ఫిబ్రవరి 24కి వాయిదా వేసింది.

# కాంగ్రెస్ యేడాది పాలన

# రేవంత్ ముద్ర



### "ప్రజాపాలన- ప్రజా విజయోత్సవం"
### కేంద్రంతో దోస్తీ-రాష్ట్రంలో విపక్షాలతో కుస్తీ
### అధిష్టానంతో శభాష్ అనిపించుకుంటున్న సీఎం రేవంత్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మూడవ ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేశారు ఎనుముల రేవంత్ రెడ్డి. సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన రేవంత్ రెడ్డి అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని అధిరోహించారు. జెడ్పిటిసిగా ప్రారంభమైన రేవంత్ రెడ్డి రాజకీయ జీవితం ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా పదవులు చేపట్టి గత ఏడాది నవంబర్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అన్నీ తానై నడిపించి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి విశ్వ ప్రయత్నం చేశారు. తనకు ఎదురేలేదని ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ సాధిస్తామని అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఆశలను తలకిందులు చేస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకురావడంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ఉన్న రేవంత్ రెడ్డి కీలక భూమిక పోషించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సైతం ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డికి అవకాశం కల్పించడంతో 2023 నవంబర్ 7వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ఎల్బీ స్టేడియంలో పదవీ ప్రమాణస్వీకారం చేశారు. అప్పటి నుండి రాష్ట్ర అభివృద్ధికి తన వంతు బాధ్యతగా పనిచేస్తున్నారు. గత పాలనకు భిన్నంగా రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తూ ప్రతిపక్షాలను ఉక్కిరిబిక్కిరి చేస్తూనే గతంలో కాంగ్రెస్‌లో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పరిపాలన అందిస్తున్నారు.

రేవంత్ రెడ్డి ఏడాది పరిపాలనపై సూర్య ప్రత్యేక కథనం...




## అండగా నిలిచిన ఏఐసీసీ

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఏర్పడిన టిఆర్ఎస్ గత రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీని ఇబ్బందులు పెట్టిన పరిస్థితుల్లో తెలంగాణ ఏర్పాటు చేసిన తర్వాత జరిగిన మూడోసారి ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ 64 సీట్లు గెలుపొంది అధికారానికి చేరువైంది. ఈ పరిస్థితుల్లో తెలంగాణ ముఖ్యమంత్రి
అఖిల భారత కాంగ్రెస్ కమిటీ రెడ్డిని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడిగా నియమించింది , ఎన్నికైన ఎమ్మెల్యేల తీర్మానాన్ని అనుసరించి, నాయకుడిని నామినేట్ చేయడానికి ఎఐసిసికి అధికారం ఇస్తూ, ఆయన తెలంగాణ ముఖ్యమంత్రి కావడానికి మార్గం సుగమం చేసింది. డిసెంబర్ 2023న, తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి, ఆ పదవిని చేపట్టిన రెండవ వ్యక్తిగా ఆయన నిలిచారు.


## పాలనలో ప్రత్యేక ముద్ర

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ఒప్పుస్తూనే తనదైన శైలిలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రతిపక్షాలను ఎండగడుతూనే ప్రాంతీయ పార్టీ ముఖ్య మంత్రులను తలదన్నే విధంగా పాలనలో ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. రేవంత్ రెడ్డి సీఎం గా పదవీ ప్రమాణం చేసిన రోజునే ప్రగతి భవన్ పేరును ప్రజాభవన్ గా మార్చారు. పాలనలో మొదటి పది రోజుల్లో, ప్రభుత్వం అతని 6 "గ్యారంటీ"లలో 2ని ప్రారంభించింది, 'ఆరోగ్యశ్రీ' పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, బీమా 10 లక్షలకు పెంచబడింది. దీని 'ప్రజా పలానా' ఔట్‌రీచ్ ప్రోగ్రామ్ 1.11 కోట్ల కుటుంబాలను కవర్ చేస్తూ 1.05 కోట్లకు పైగా దరఖాస్తులను అందుకుంది.

## కేంద్రంతో సైతం స్నేహంగా

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నడుపుతున్న సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రధానమంత్రి మంత్రులతో సైతం స్నేహ పూర్వకంగా కొనసాగుతున్నారు. అభివృద్ధి కోసం కేంద్రం తో స్నేహంగా ఉంటామని పలుమార్లు ప్రకటించారు. అంతేగాక ఓ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీని సీఎం రేవంత్ రెడ్డి పెద్దన్నగా అభివర్ణించారు. మే 2024లో, తెలంగాణ కాంగ్రెస్ తన ట్విట్టర్ హ్యాండిల్‌లో అమిత్ షా యొక్క డాక్టర్డ్ వీడియోను షేర్ చేసిన తర్వాత ఢిల్లీ పోలీసులు అతన్ని





పిలిపించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 4 జూలై 2024న న్యూఢిల్లీలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో కూర్చున్నారు.జులై 2024లో ప్రధాని నరేంద్ర మోదీని రేవంత్ రెడ్డి కలిశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని సాధించి 10 సంవత్సరాల సంబరాలు జరుపుకుంటున్న సందర్భంగా ఆయన ప్రభుత్వం 2 జూన్ 2024న పెద్ద ఎత్తున జరుపుకుంది. పెండింగ్‌లో ఉన్న మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయడానికి మరియు ఇతర రాష్ట్రాల పనులకు నిధులు విడుదల చేయడానికి జూలై 2024లో కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, పీయూష్ గోయల్, అమిత్ షా, జెపి నడ్డాతో సమావేశమయ్యారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కూడా కలిశాడు మరియు పిఎస్‌యు సింగరేణి కాలరీస్ కంపెనీకి శ్రావణపల్లి కోల్ మైనింగ్ బ్లాక్‌ను కేటాయించాలని అభ్యర్థించారు. 2024 ఆగస్టులో, తెలంగాణలో మరిన్ని కంపెనీలు పెట్టుబడులు పెట్టే ప్రయత్నంలో యునైటెడ్ స్టేట్స్ పర్యటనలో పాల్గొన్నారు. ఆమే జాన్ చార్లెస్ స్వాబ్‌తో సహా అనేక కంపెనీలు హైదరాబాద్‌లో కార్యాలయాలను తెరవడానికి అంగీక రించాయి.

## హైడ్రాతో హడలెత్తిస్తున్న సీఎం

సరస్సులు ఇతర నీటి వనరులను ఆక్రమించే నివాస వాణిజ్య ఆస్తులకు వ్యతిరేకంగా ముఖ్యమంత్రిగా ఆయన గళం విప్పారు . జూలై 2024లో తెలంగాణ ప్రభుత్వం అటువంటి సమస్యల సంరక్షణ కోసం హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీని ఏర్పాటు చేసింది. రాష్ట్ర బడ్జెట్‌లో కొంత భాగాన్ని కేటాయించడానికి బలమైన వ్యవస్థ సిద్ధంగా ఉన్నందున హైడ్రాను అభివృద్ధి చేయాలని అతను కోరుకున్నాడు. ఆగస్ట్ 2024లో, నటుడు నాగార్జునకు చెందిన కన్వెన్షన్ సెంటర్‌తో సహా హైదరాబాద్‌లోని నీటి వనరులను ఆక్రమించి నిర్మాణంలో ఉన్న మరియు పూర్తిగా నిర్మించిన అనేక నిర్మాణాలను తొలగించినందుకు హైడ్రా వార్తల్లో నిలిచింది. నగరం యొక్క సరస్సులను రక్షించడం కోసం సంస్థకు చాలా ప్రజల మద్దతు లభించింది.

## తొలి రాజకీయ జీవితం

రేవంత్‌రెడ్డి విద్యార్థిగా ఉన్నప్పుడు ఏబీవీపీలో సభ్యుడు గా ఉంటూ 2006లో స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి స్వతంత్ర అభ్యర్థిగా మిడ్జిల్ మండలం నుండి జెడ్పిటి సభ్యునిగా గెలుపొందారు. 2007లో రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా శాసన మండలి సభ్యునిగా ఎన్నికయ్యారు . అనంతరం తెలుగుదేశం పార్టీ (టీడీపీ) అధినేత ఎన్.చంద్రబాబు నాయుడుతో సమావేశమై టీడీపీలో చేరారు. శాసన సభ సభ్యుడు 2009లో కొడంగల్ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా రేవంత్ 46.46% ఓట్లతో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. సీనియర్ కాంగ్రెస్ నేత కా సమీప అభ్యర్థి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఉన్న గురునాథ్ రెడ్డిపై గెలిచాడు, అతను 2009 2014 మధ్య ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో మరియు 2014-2018 మధ్య తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్యేగా పనిచేశాడు. ఆయన 2014 అవిభక్త ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో పోటీ చేసి తెలంగాణ అసెంబ్లీకి కొడంగల్ నుండి గురునాథ్ రెడ్డిపై 14,614 ఓట్ల మెజారిటీతో ఎన్నికయ్యారు. అతను తెలంగాణా శాసనసభలో తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్‌గా ఎన్నికయ్యారు.

## "ప్రజాపాలన- ప్రజా విజయోత్సవం"

అధికారంలోకి తొలి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతుండడంతో నిర్వహించనున్న సంబరాలకు "ప్రజాపాలన- ప్రజా విజయోత్సవం" అని నామకరణం చేశారు. ఉత్సవాలను పకడ్బం దీ ప్రణాళికతో పక్కాగా నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలతోపాటు హైదరాబాద్‌లో భారీ ఎత్తున సంబరాలు చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ విజయోత్సవాల నేపథ్యంలో నియోజకవర్గాల వారీగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## ఆరు గ్యారెంటీలే అభయ హస్తం

మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, ఉద్యమకారులకు 250 గజాల చదరపు గజాల స్థలం లాంటి పథకాలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందే హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకంలో భాగ మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం, గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా లో భాగంగా రెండు లక్షల రుణమాఫీ లాంటి బ్రతకాలను అమలుపరిచారు.

## రేవంత్ రెడ్డి టీపీసీసీ వారసుడు మహేష్

టిపిసిసి అధ్యక్షునిగా ఉన్న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో పార్టీ అధిష్టానం నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కు టీపీసీసీ బాధ్యతలు అప్పగించింది. మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ పార్టీ శ్రేణులకు ధైర్యం నింపేందుకు గతంలో మరెన్నడూ లేని విధంగా ప్రతివారం ఒక మంత్రిని ఆహ్వానించి పార్టీ శ్రేణుల విజ్ఞప్తులను తీసుకునే విధంగా కార్యచరణ రూపొందించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పార్టీ పట్ల సదాభిప్రాయం రావడంతో పాటు ప్రభుత్వంలో తమ సమస్యలు పరిష్కారం అవుతాయి అన్న నమ్మకం కలుగుతుంది.



విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో, 9391618181



# విరాట్ కోహ్లి తక్కువ రన్స్ చేస్తే చాలు: ట్రావిస్ హెడ్

సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసిన భారత్ మరో టెస్టు సిరీస్ సమరానికి సిద్ధమవుతోంది. నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ ఆడనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (2024-25)లో టీమిండియాకు ఇదే చివరి సిరీస్. ముచ్చటగా మూడోసారి డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే రోహిత్ సేనకు ఈ సిరీస్ అత్యంత కీలకం. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కనీసం 4-0తో విజయం సాధిస్తే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా భారత్ ఫైనల్‌కు చేరుకోగలదు. మరోవైపు ఆస్ట్రేలియాకు ఈ సిరీస్ ఎంతో కీలకం కానుంది. శ్రీలంక సిరీస్‌తో కలిపి ఆడాల్సిన ఏడు మ్యాచ్‌ల్లో అయిదు విజయాలు సాధించాల్సి ఉంది. కాగా, ఈ సిరీస్‌లో విరాట్ కోహ్లి సత్తాచాటడానికి ప్రయత్నిస్తాడని, అయితే అతను తక్కువ పరుగులు చేయాలని కోరుకుంటున్నాని ట్రావిస్ హెడ్ అన్నాడు. విరాట్ కోహ్లి చాలా గొప్ప ప్లేయర్. ఎక్కడికి వెళ్లినా అతని గురించే మాట్లాడుకుంటారు. భారత్‌తో సిరీస్ అంటే కోహ్లి గురించి మాట్లాడకుండా ఉండలేం. భారత ఆటగాళ్లందరితోనూ మాకు పోటీనే. అయితే ఈ సిరీస్‌లో కోహ్లి గొప్పగా సత్తాచాటతాడని భావిస్తున్నా. అయితే అతను మరీ అంత ఎక్కువగా పరుగులు చేయొద్దని ఆశిస్తున్నా. అతను వరల్డ్ క్లాస్ ప్లేయర్. అయిదు టెస్టుల సిరీస్‌లో ఏదో ఒక దశలో కోహ్లి కచ్చితంగా గొప్పగా రాణిస్తాడు. దాన్ని అర్థం చేసుకుని, మనం గౌరవించాలి" అని ట్రావిస్ హెడ్ పేర్కొన్నాడు. కాగా, విరాట్ కోహ్లి ఫామ్‌పై ఇటీవల చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే.

# షెఫాలీ వర్మపై వేటు..

## ఆస్ట్రేలియా సిరీస్‌కు భారత జట్టు ప్రకటన







ఆస్ట్రేలియాతో జరగనున్న మూడు వన్డేల సిరీస్‌కు భారత మహిళల జట్టును బీసీసీఐ మంగళవారం ప్రకటించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలో 16 మందితో కూడిన జట్టును వెల్లడించింది. వచ్చే ఏడాది భారత్‌లో జరగనున్న వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని మహిళల జట్టును నిర్మిస్తోంది. ఈ క్రమంలో గత కొన్నాళ్లుగా పేలవ ప్రదర్శన చేస్తున్న షెఫాలీ వర్మను జట్టు నుంచి తప్పించింది. స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో షెఫాలీ వర్మ 56 పరుగులే సాధించింది. వన్డే ఫార్మాట్‌లో చివరిగా 2022 జులైలో హాఫ్ సెంచరీ చేసింది. ఆ తర్వాత నుంచి కనీసం 50 మార్కును అందుకోలేకపోయింది. గాయం కారణంగా కివీస్ సిరీస్‌లో తుదిజట్టులో ఆడలేకపోయిన శ్రేయంక్ పాటిల్ కూడా ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక కాలేకపోయింది. అలాగే హేమలత, ఉమ ఛెత్రి, సయాలీ కూడా జట్టులో చోటు కోల్పోయారు. అయితే గతేడాది డిసెంబర్‌లో చివరిసారిగా భారత్ తరపున ఆడిన హర్లీన్ డియోల్‌కు అవకాశం దక్కింది. మరోవైపు ఇంటర్ పరీక్షల కారణంగా న్యూజిలాండ్ సిరీస్‌కు దూరమైన రిచా ఘోష్ తిరిగి వచ్చింది. ఇటీవల జరిగిన మహిళల టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా గ్రూప్ దశలోనే నిష్క్రమించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వన్డే వరల్డ్ కప్ లక్ష్యంగా జట్టును రెడీ చేయడానికి బీసీసీఐ కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి సిద్ధమైంది.

**ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ షెడ్యూల్ :** తొలి వన్డే: డిసెంబర్ 5- బ్రిస్బేన్. రెండో వన్డే: డిసెంబర్ 8- బ్రిస్బేన్ మూడో వన్డే: డిసెంబర్ 11- పెర్త్

**భారత మహిళల జట్టు :** హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రియా పునియా, జెమిమా రోడ్రిగ్స్, హర్లీన్ డియోల్, యాస్తిక భాటియా (వికెట్ కీపర్), రిచా ఘోష్ (వికెట్ కీపర్), తేజల్ హసబ్నిస్, దీప్తి శర్మ, మిన్ను మణి, ప్రియా మిశ్రా, రాధా యాదవ్, టిటాస్ సాధు , అరుంధతి రెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్, సైమా ఠాకూర్.

# ఆస్ట్రేలియాను ఓడించాలంటే..

● భారత్‌కు రవి-శాస్త్రి సలహా




సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసిన భారత్ మరో టెస్టు సిరీస్ సమరానికి సిద్ధమవుతోంది. నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ ఆడనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (2024-25)లో టీమిండియాకు ఇదే చివరి సిరీస్. ముచ్చటగా మూడోసారి డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే రోహిత్ సేనకు ఈ సిరీస్ అత్యంత కీలకం. ఈ సిరీస్‌ను కనీసం 4-0తో విజయం సాధిస్తే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా భారత్ ఫైనల్‌కు చేరుకోగలదు. మరోవైపు ఆస్ట్రేలియాకు ఈ సిరీస్ ఎంతో కీలకం కానుంది. శ్రీలంక సిరీస్‌తో కలిపి ఆడాల్సిన ఏడు మ్యాచ్‌ల్లో అయిదు విజయాలు సాధించాల్సి ఉంది. కాగా, గత రెండు ఆస్ట్రేలియా పర్యటనల్లో టీమిండియానే విజయం సాధించింది. కోచ్‌గా రవిశాస్త్రి హయాంలో 2018/19, 2020/21లో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ విజేతగా భారత్ నిలిచింది. మూడు రోజుల్లో సిరీస్ ప్రారంభం కానున్న నేపథ్యంలో టీమిండియాకు మాజీ కోచ్ రవిశాస్త్రి కీలక సూచనలు చేశాడు. ఆస్ట్రేలియాను ఓడించాలంటే ఎలా పోరాడాలో చెప్పాడు. "సిరీస్ చాలా కఠినంగా ఉంటుంది.

గత మూడు పర్యటనతో నా అనుభవంతో చెబుతున్నా.. అత్యుత్తమంగా ఆడాల్సి ఉంటుంది. ఆస్ట్రేలియాను ఓడించే క్రమంలో ఒక్క తప్పు అడుగు వేసినా వెంటనే మ్యాచ్ పెవిలియన్‌కు చేరుతుంది. ఒక్క అంగుళం కూడా అవకాశం ఇవ్వొద్దు. అప్పుడే పైచేయి సాధించగలం. మరో మార్గం లేదు. అంతేగాక మీడియా ఏం అంచనాలు పెట్టుకుంటుందో ముందే గ్రహించండి. వాళ్లంతా ఆస్ట్రేలియాకు మద్దతుగా ఉంటారు. కానీ మీరు గొప్పగా శ్రమించి సత్తాచాటితే మీడియా మిమ్మల్ని గౌరవిస్తుంది" అని రవిశాస్త్రి అన్నాడు. యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్‌పై రవిశాస్త్రి ప్రశంసల జల్లు కురిపించాడు. జైస్వాల్ ప్రపంచశ్రేణి ప్లేయర్ అని, ఇంగ్లండ్‌పై సత్తాచాటాడని, ఆస్ట్రేలియాలోనూ అద్భుతంగా రాణిస్తాడని ఆశిస్తున్నట్లు చెప్పాడు. అయితే అతను పరిస్థితులను జాగ్రత్తగా వహించాలని, తొలి టెస్టు వేదిక పెర్త్‌లో బౌన్స్‌ను అర్థం చేసుకోవాలని సూచించాడు.

# హైదరాబాద్ కెప్టెన్‌గా తిలక్ వర్మ.. ముంబై సారథిగా శ్రేయస్



దేశవాళీ పొట్టి ఫార్మాట్ టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 ట్రోఫీకి వేళైంది. రాజ్‌కోట్‌లో నవంబర్ 23 నుంచి డిసెంబర్ 5 వరకు జరగనుంది. ఈ టోర్నీకి హైదరాబాద్ తమ జట్టును ప్రకటించింది. తిలక్ వర్మ సారథ్యంలో 15 మందితో కూడిన జట్టును సీనియర్ సెలక్షన్ కమిటీ సోమవారం ఎంపిక చేసింది. దక్షిణాఫ్రికా పర్యటనలో సెంచరీలతో రికార్డులు బ్రేక్ చేసిన తిలక్ తిరిగి జట్టు బాధ్యతలు అందుకున్నాడు. టీమిండియాలో మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన తిలక్ వరుస శతకాలతో హోరెత్తించాడు. టీ20ల్లో వరుసగా రెండు సెంచరీలు చేసిన భారత రెండో ప్లేయర్‌గా, ఓ ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించిన ప్లేయర్‌గా చరిత్రకెక్కాడు. కాగా, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో మూడు మ్యాచ్‌ల తర్వాత జట్టును సెలక్షన్ కమిటీ సమీక్షించనుంది. 15 మందితో పాటు మరో ఏడుగురు ఆటగాళ్లను స్టాండ్‌బైగా సెలక్షన్ కమిటీ ఎంపిక చేసింది. ఈ నెల 23న మేఘాలయతో హైదరాబాద్ తమ తొలి మ్యాచ్ ఆడనుంది. హైదరాబాద్ జట్టు: తిలక్ వర్మ (కెప్టెన్), రాహుల్ సింగ్ (వైస్ కెప్టెన్), తన్మయ్ అగర్వాల్, రోహిత్ రాయుడు, సీవీ మిలింద్, టి. రవితేజ, బుద్ధి రాహుల్, మికిల్ జైస్వాల్, ప్రతీక్ రెడ్డి (కీపర్), రాహుల్ రాదేశ్ (కీపర్), శరణు నిశాంత్, రక్షణ్ రెడ్డి, తనయ్ త్యాగరాజన్, అనికేత్ రెడ్డి, అమన్ రావు. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో 17 మందితో కూడిన జట్టు ముంబై క్రికెట్ అసోషియేషన్ ప్రకటించింది. పృథ్వీ షా తిరిగి ఎంపికయ్యాడు. శార్దూల్ ఠాకూర్, అజింక్య రహానే వంటి స్టార్ ఆటగాళ్లు జట్టులోనే ఉన్నారు. మరోవైపు రంజీ ట్రోఫీ మ్యాచ్‌తో పునరాగమనం చేసిన ఫాస్ట్‌బౌలర్ మహ్మద్ షమి.. బెంగాల్ జట్టుకు ఎంపికయ్యాడు. ముంబై జట్టు: శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), పృథ్వీ షా, అంగ్క్రిష్ రఘువంశీ, జయ్ బిస్తా, అజింక్య రహానే, సిద్ధేష్ లాడ్, సూర్యాంశ్ షెడ్గే, సాయిరాజ్ పాటిల్, హార్దిక్ తమోర్ (కీపర్), ఆకాశ్ ఆనంద్ (కీపర్), షామ్స్ ములానీ, హిమాన్షు సింగ్, తనుష్ కోటియన్, శార్దూల్ ఠాకూర్.

# కోహ్లిలా రోహిత్ కెప్టెన్సీ చేయగలడా?

## మైకేల్ వాన్




సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసిన భారత్ మరో టెస్టు సిరీస్ సమరానికి సిద్ధమవుతోంది. నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ ఆడనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (2024-25)లో టీమిండియాకు ఇదే చివరి సిరీస్. ముచ్చటగా మూడోసారి డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే రోహిత్ సేనకు ఈ సిరీస్ అత్యంత కీలకం. ఈ సిరీస్‌ను కనీసం 4-0తో విజయం సాధిస్తే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా భారత్ ఫైనల్‌కు చేరుకోగలదు. మరోవైపు ఆస్ట్రేలియాకు ఈ సిరీస్ ఎంతో కీలకం కానుంది. శ్రీలంక సిరీస్‌తో కలిపి ఆడాల్సిన ఏడు మ్యాచ్‌ల్లో అయిదు విజయాలు సాధించాల్సి ఉంది. కాగా, గత రెండు ఆస్ట్రేలియా పర్యటనల్లో టీమిండియానే విజయం సాధించింది. 2018/19, 2020/21లో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ విజేతగా భారత్ నిలిచింది. అయితే గత ఆస్ట్రేలియా పర్యటనల్లో టీమిండియా విజయం సాధించడంలో కెప్టెన్‌గా విరాట్ కోహ్లి, కోచ్‌గా రవిశాస్త్రి ముఖ్య పాత్ర పోషించారని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ అన్నాడు. ఇప్పుడు అదే తరహా ప్రదర్శన ప్రస్తుత రోహిత్ శర్మ, కోచ్ గౌతమ్ గంభీర్ నుంచి ఆశించవచ్చా అని వాన్ ప్రశ్నించాడు. కోహ్లి నాయకత్వాన్ని రోహిత్ భర్తీ చేస్తాడా లేదా అని చూడాల్సి ఉందని, కానీ రవిశాస్త్రి లాంటి మరో కోచ్ అయితే దొరకదని అభిప్రాయపడ్డాడు. స్టీవ్ స్మిత్ తిరిగి నాలుగో స్థానానికి వచ్చాడు. అతను నిలకడగా పరుగులు చేస్తున్నాడు. ప్రశాంతతతో ఉన్నాడు. ఇక విరాట్ కోహ్లికి ఆస్ట్రేలియాలో గొప్ప సక్సెస్ ఉంది. అయితే ఇరు జట్లలోని నాలుగో స్థానంలో వచ్చే ఈ బ్యాటర్లలో.. ఎవరు అత్యుత్తమ ప్రదర్శన చేస్తారనే దానిపై, ఆయా జట్ల విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. రెండు దశాబ్దాల క్రితం కంగారూల గడ్డపై తొలి ఇన్నింగ్స్‌లో 500 పరుగులను అంచనా వేయొచ్చు. కానీ బుమ్రా, కమిన్స్, స్టార్క్ వంటి బౌలర్ల ప్రదర్శనతో 350 స్కోరు కూడా తీవ్ర పోటీనిచ్చే స్కోరు. గత రెండు పర్యటనల్లో భారత్ విజయవంతమైంది. అప్పుడు వాళ్లకు ఆకర్షణీయమైన కోచ్ రవిశాస్త్రి ఉన్నాడు. కెప్టెన్‌గా విరాట్ కోహ్లి ఉన్నాడు. ఆస్ట్రేలియాను ఎదుర్కోవాలంటే ఒక్కటే మార్గమని నేను భావిస్తా. దూకుడుగా ఉంటూ ఓ అడుగు ముందుకేస్తూ ఎదుర్కొనేలా సిద్ధమవ్వాలి. రవిశాస్త్రి, విరాట్ కోహ్లి ఆ పనిచేశారు. అయితే ప్రస్తుత భారత శిబిరంలో రవిశాస్త్రి ఎవరు? మరో రవిశాస్త్రి లేడని నేను భావిస్తున్నాను. ఇక కెప్టెన్‌గా మరో కోహ్లి ఎవరు? రోహిత్ అలానే చేయగలడా? భారత్ మరికొన్ని వారాలు ఇదే కఠిన సవాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని మైకేల్ వాన్ పేర్కొన్నాడు.

# మ్యాచ్ విన్నర్ శుభ్‌మన్ గిల్ : ద్రవిడ్



సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసిన భారత్ మరో టెస్టు సిరీస్ సమరానికి సిద్ధమవుతోంది. కంగారూల గడ్డపై నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ ఆడనుంది. గత రెండు ఆస్ట్రేలియా పర్యటనల్లో 2018/19, 2020/21లో టీమిండియానే విజయం సాధించింది. ఈ సారి కూడా ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. అయితే 2020/21 పర్యటనలో టీమిండియా పోరాటం అద్వితీయం. తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో 36 పరుగులకే ఆలౌటై పేలవ రికార్డు నమోదుచేసినప్పటికీ.. ఆ తర్వాత గొప్పగా పుంజుకుని 2-1తో విజయం సాధించింది.

ఇక ఆస్ట్రేలియా కంచుకోటగా ఉన్న గబ్బా వేదికగా ఆఖరి టెస్టులో విజయాన్ని సాధించి భారత్ సిరీస్‌ను కైవసం చేసుకుంది. అయితే గబ్బా విజయానంతరం రిషభ్ పంత్‌పై ప్రశంసలు జల్లులు కురిశాయి. కానీ టీమిండియా గెలుపులో శుభ్‌మన్ గిల్ పాత్ర కీలకమైనదని మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ పేర్కొన్నాడు. గత కొన్నేళ్లుగా వాల్‌గా వన్‌డౌన్‌లో వచ్చి భారత టెస్టు విజయాల్లో కీలకపాత్ర పోషించిన రాహుల్ ద్రవిడ్, చెతేశ్వర్ పుజారా లేకుండా ఆస్ట్రేలియాను ఎదుర్కోనుంది. ఈ క్రమంలో దీని గురించి ఓ ఇంటర్వ్యూలో ద్రవిడ్‌ను ప్రశ్నించగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. విజయానికి పంత్ కారణమని అందరూ పొగిడారని, కానీ గబ్బా టెస్టులో అయిదో రోజు గిల్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడని ద్రవిడ్ చెప్పాడు. తన ఆట, పుజారా ఆటతో పోలిస్తే గిల్ స్టైల్ వేరు అయినప్పటికీ, అతను మంచి ప్లేయర్ అని పేర్కొన్నాడు. మూడో స్థానంలో గిల్ ఉన్నాడు. అతనో అద్భుతమైన ప్లేయర్. గత ఆస్ట్రేలియా పర్యటనలో అతను విజయవంతమయ్యాడు. ప్రతి ఒక్కరూ రిషభ్ పంత్ అజేయ 80 పరుగులు గురించి మాట్లాడుకుంటారు. కానీ అయిదో రోజు ఆటలో ఉదయం గిల్ 91 పరుగులతో మ్యాచ్‌ను కాపాడాడు. కాబట్టి అతను గొప్ప ప్లేయర్, మంచి కుర్రాడు.

అతను నేర్చుకుంటున్నాడు. నాతో, పుజారాతో పోలిస్తే అతను భిన్నంగా బ్యాటింగ్ చేస్తాడు. కానీ గిల్ చాలా మంచి ఆటగాడు. టాప్ ఆర్డర్‌లో పరుగులు రావడం చాలా ముఖ్యం. 1,2,3 లేదా 4 స్థానాల్లో నుంచి పరుగులు వచ్చాయా అనేది కీలకం కాదు. టాప్ ఆర్డర్ సత్తాచాటితే ఆస్ట్రేలియా సిరీస్‌లో పైచేయి సాధించవచ్చు. ఆసీస్ పరిస్థితులు, కూకబుర్ర బంతితో సత్తాచాటాలంటే టాప్-4 బ్యాటర్లు నిలవాలి. అప్పుడే లోయర్ ఆర్డర్‌కు పని సులభం అవుతుంది" అని రాహుల్ ద్రవిడ్ పేర్కొన్నాడు. పెర్త్ వేదికగా తొలి టెస్టు జరగనుంది. భారత కాలమాన ప్రకారం ఉదయం 7.50కు మ్యాచ్ ప్రారంభం కానుంది.



# భారత్‌కు ఒక్క విజయమూ లేదు

భారత ఫుట్‌బాల్ జట్టు ఒక్క విజయం సాధించకుండా ఈ ఏడాదిని పేలవంగా ముగించింది. 2024లో 11 మ్యాచ్‌లు ఆడిన ఇండియా ఆరింట్లో ఓడింది, అయిదు మ్యాచ్‌లను డ్రాగా ముగించింది. సోమవారం గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో మలేషియాతో జరిగిన ఫిఫా ఫ్రెండ్లీ మ్యాచ్‌ను 1-1తో డ్రా చేసుకున్న ఈ ఏడాదిని గెలుపే లేకుండా ముగించింది. వచ్చే ఏడాది మార్చిలో భారత్ తమ తర్వాతి అంతర్జాతీయ మ్యాచ్ ఆడనుంది. అయితే మలేషియాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ సులువుగా గోల్ సమర్పించింది. భారత గోల్‌కీపర్ గుర్‌ప్రీత్ సింగ్ చేసిన తప్పిదంతో 19వ నిమిషయంలో టర్మర్ పాలో గోల్ చేశాడు. బంతిని అందుకునేందుకు ముందుకు వెళ్లిన గుర్‌ప్రీత్ బౌన్స్‌ను అంచనా వేయలేకపోయాడు. బంతి అతని తలమీద నుంచి వెళ్లింది. మరోవైపు అక్కడే ఉన్న టర్మర్ పాలో ఆ సువర్ణావకాశాన్ని ఎలాంటి పొరపాటు లేకుండా సద్వినియోగం చేసుకున్నాడు. ఖాళీ గోల్‌పోస్టులోకి బంతిని సునాయాసంగా పంపాడు. ఆ తర్వాత మలేషియా ఆధిక్యాన్ని సమం చేయడానికి భారత జట్టు తీవ్రంగా పోరాడింది. 39వ నిమిషంలో రాహుల్ భీకే ఇండియా ఖాతా తెరిచాడు. ఫెర్నాండెజ్ నుంచి వచ్చిన పాస్‌ను గొప్పగా గోల్‌గా మలిచాడు. అయితే అంతకుముందు భారత్‌కు రెండు అవకాశాలు చేజారాయి.

# ఆర్సీబీ-సీఎస్కే టార్గెట్ కేఎల్ రాహుల్

## రూ.కోట్లు గ్యారెంటీ: సునీల్ గవాస్కర్

ఐపీఎల్ మెగా వేలానికి ముహూర్తం ఖరారైంది. సౌదీ అరేబియాలోని జెడ్డా వేదికగా నవంబర్ 24, 25వ తేదీల్లో మెగా ఆక్షన్‌ను నిర్వహించనున్నారు. భారత కాలమాన ప్రకారం మధ్యాహ్నం 3 గంటలకు వేలం ప్రారంభం కానుంది. విదేశాల్లో ఐపీఎల్ వేలాన్ని నిర్వహించడం వరుసగా ఇది రెండోసారి. వేలానికి 1574 మంది ఆటగాళ్లు తమ పేర్లను నమోదు చేసుకోగా, అందులో ఫ్రాంచైజీల సూచనల మేరకు బీసీసీఐ 574 మందినే షార్ట్ లిస్ట్ చేసింది. వాళ్లలో మొత్తంగా 204 ప్లేయర్లను కొనుగోలు చేయడానికి ఫ్రాంచైజీలు సిద్ధమయ్యాయి. ఇందులో 70 మంది విదేశీ ప్లేయర్లు ఉండనున్నారు. షార్ట్ లిస్ట్ అయిన వాళ్లలో 366 మంది భారత ఆటగాళ్లు, 208 మంది విదేశీ ప్లేయర్లు ఉన్నారు. అయితే కొన్ని ఫ్రాంచైజీలు వేలంలో వ్యూహాత్మకంగా వ్యవహరించనున్నాయి. ఆర్‌టీఎమ్ కార్డ్ ద్వారా ఎవరిని దక్కించుకోవాలి, భారీ మొత్తాన్ని ఎవరి కోసం వెచ్చించాలని స్పష్టమైన ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి. అయితే వేలంలో ప్రధాన ఆకర్షణగా నిలిచిన కేఎల్ రాహుల్, రిషభ్ పంత్, శ్రేయస్ అయ్యర్‌లలో రాహుల్ కోసం ఆర్సీబీ, సీఎస్కే మెగా వేలంలో తీవ్రంగా పోటీపడుతుందని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ముగ్గురు ప్లేయర్లను మాత్రమే రిటైన్ చేసుకున్న విషయం తెలిసిందే. విరాట్ కోహ్లి, రజత్ పటిదార్, యశ్ దయాల్ కోసం రూ.37 కోట్లు వెచ్చించింది.



మరోవైపు చెన్నై సూపర్ కింగ్స్.. రుతురాజ్ గైక్వాడ్, మతీష పతిరనా, శివమ్ దూబె, రవీంద్ర జడేజా, ఎంఎస్ ధోనీ కోసం రూ.65 కోట్లు ఖర్చు పెట్టి రిటైన్ చేసుకుంది. కాగా, ఇరు జట్లకు వికెట్ కీపర్ అవసరమవ్వడంతో కేఎల్ రాహుల్ కోసం పోటీపడతాయని గవాస్కర్ అన్నాడు. ధోనీ రిటైర్మెంట్‌పై స్పష్టత లేకపోవడంతో బ్యాకప్ వికెట్ కీపర్ కోసం సీఎస్కే కూడా ప్రయత్నిస్తుందని చెప్పాడు. "రెండు దక్షిణ భారత్ ఫ్రాంచైజీలు సీఎస్కే, ఆర్సీబీ కేఎల్ రాహుల్ కోసం ప్రయత్నిస్తాయని భావిస్తున్నా. హైదరాబాద్ కూడా పోటీపడవచ్చు. అయితే బెంగళూరు రాహుల్ హోమ్ టౌన్. కాబట్టి అతను ఆర్సీబీ తరపున ఉత్సాహంతో ఆడతాడు, సొంత అభిమానులు మధ్య ఆడాలనకుంటాడు. ఆర్సీబీ కూడా రాహుల్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తుంది" అని సునీల్ గవాస్కర్ పేర్కొన్నాడు. లక్నో సూపర్ జెయింట్స్ కేఎల్ రాహుల్‌ను విడిచిపెట్టిన సంగతి తెలిసిందే.

# దుమ్మురేపిన తెలుగు టైటాన్స్..

ప్రోకబడ్డీ లీగ్ సీజన్-11లో తెలుగు టైటాన్స్ సత్తాచాటుతోంది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన హర్యానా స్టీలర్స్‌ను మట్టికరిపించింది. నొయిడా వేదికగా సోమవారం జరిగిన మ్యాచ్‌లో హర్యానాను 49-27తో చిత్తుగా ఓడించింది. గత మ్యాచ్‌లో ఓటమిపాలైన టైటాన్స్.. తిరిగి అదిరేలా గెలుపు బాట పట్టి ఏడో స్థానంలో కొనసాగుతోంది. మ్యాచ్ ఆరంభం నుంచి తెలుగు టైటాన్స్ దుమ్మురేపింది. రైడింగ్, ట్యాకిల్‌లో పోటాపోటీగా పాయింట్లు సాధించింది. హర్యానాను రెండు సార్లు ఆలౌట్ చేసింది. 24-11తో తొలి అర్ధభాగంలో భారీ ఆధిక్యాన్ని సాధించింది. రెండో అర్ధభాగంలోనే అదే జోరు కొనసాగించింది. మరో రెండు ప్రత్యర్థిని కుప్పకూల్చింది. హర్యానా జట్టులో ఢిఫెండర్లు సత్తాచాటలేకపోయారు. తెలుగు టైటాన్స్ జట్టులో ఆశిష్ నర్వాల్ 11 పాయింట్లు, విజయ్ మాలిక్ 8 పాయింట్లతో సత్తాచాటాడు. గాయం కారణంగా టైటాన్స్ కెప్టెన్ పవన్ సెహ్రావత్ ఈ మ్యాచ్‌లో బరిలోకి దిగలేదు. విజయ్ సారథి బాధ్యతలు చూసుకున్నాడు. హర్యానా జట్టులో కెప్టెన్ రాహుల్ (6 పాయింట్లు) టాప్ స్కోరర్. నొయిడా వేదికగా జరిగిన మరో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్‌పై యు ముంబా 38-37తో విజయం సాధించింది. ఆది నుంచే మ్యాచ్ హోరాహోరీగా సాగింది. అయితే బెంగళూరును ఆలౌట్ చేసిన ముంబా ఒక్క పాయింట్ ఆధిక్యంతో 21-20 తొలి అర్ధభాగాన్ని ముగించింది. సెకండ్ హాఫ్ ఆద్యంతం ఉత్కంఠగా సాగింది. ఇరు జట్లు సెకండ్ హాఫ్‌లో 17-17తో సమంగా పాయింట్లు సాధించాయి. ఫస్ట్ హాఫ్‌లోని ఆధిక్యంతో యు ముంబా విజయతీరాలకు చేరింది. అజిత్ చౌహాన్ 10 పాయింట్లు, మంజీత్ రైడర్ 9 పాయింట్లతో విజయంలో కీలకపాత్ర పోషించారు.

# డార్లింగ్ 'టిపికల్'గా సెట్ అయ్యేనా?

అమ్మాయిల కలల రాకుమారుడు డార్లింగ్ ప్రభాస్ వరుస చిత్రాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో 'రాజాసాబ్', హను రాఘవపూడి దర్శకత్వంలో ఓ సినిమా సెట్స్‌పై ఉన్నాయి. ఈ రెండు చిత్రాల చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. మరోపక్క 'కల్కి -2', 'సలార్-2 చిత్రాల పనులు కూడా జరుగుతున్నాయి. సందీప్‌రెడ్డి వంగాతో ప్రభాస్ చేసే స్పిరిట్ చిత్రం కూడా త్వరలో సెట్స్ మీదకెళ్లనుందని ఇటీవల దర్శకుడు ఓ వేదికపై చెప్పారు. భూషణ్ కుమార్ నిర్మించనున్న ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. డిసెంబరు నెలాఖరున ప్రారంభం కానుంది. దీంట్లో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్ పాత్రలో కనిపించనున్న సంగతి తెలిసిందే! దీనికి సంబంధించిన లుక్ ఇప్పటికే ఖరారైనట్లు తెలుస్తోంది. అయితే ఆయన ఇందులో 'యానిమల్'లోని రణ్‌బీర్ పాత్ర తరహాలో మరో రెండు కొత్త లుక్స్‌లోనూ అలరించే అవకాశమున్నట్లు సమాచారం. వచ్చే నెలలో సినిమాని లాంఛనంగా ప్రారంభించి.. జనవరి నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు పెడతారు. అక్కడి నుంచి ఆరు నెలల్లోనే సినిమాని పూర్తి చేయనున్నట్లు చిత్ర నిర్మాత ఇటీవల వెల్లడించారు.. దీన్ని బట్టి ఇది వచ్చే ఏడాదిలోనే తెరపైకి వచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత దర్శకుడు. మరి ఎప్పుడూ చేయని డిఫరెంట్ క్యారెక్టర్‌లో ప్రభాస్ ఈ చిత్రంలో కనిపించబోతున్నారు. యానిమల్‌లో రణ్‌బీర్ పాత్ర కాస్త టిపికల్‌గా ఉంటుంది. అలాంటి పాత్రకి ప్రభాస్ ఫిట్ అవుతాడా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరి ప్రభాస్ ఏ విధంగా ఉండబోతున్నాడో లుక్ రిలీజ్ అయితేగాని చెప్పలేము.



## అన్ ప్రిడిక్టబుల్ గా 'మెకానిక్ రాకీ'



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మెకానిక్ రాకీ'. డెబ్యుటెంట్ రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్న చిత్రంలో మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ మూవీని ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తాళ్లూరి నిర్మించారు. ఫస్ట్ గేర్, ట్రైలర్స్, సాంగ్స్‌తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం నవంబర్ 22న విడుదల కానుంది.

**మెకానిక్ రాకీ కథలో మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్ ఏమిటి ?**

గత నాలుగైదు ఏళ్ళుగా జరుగుతున్న ఒక బర్నింగ్ పాయింట్ ని ఈ సినిమాలో టచ్ చేశాం. అది స్క్రీన్ మీద చూస్తున్నప్పుడు చాలా సర్ ప్రైజింగ్‌గా ఉంటుంది. అసలు ఇంతకాలం ఈ పాయింట్ ఎవరు ఎందుకు టచ్ చేయలేదనిపిస్తుంది. గ్యాంగ్స్ అఫ్ గోదావరి, ఈ సినిమా రెండు ఒకే సమయంలో చేశాను. ఆ సినిమా చేస్తున్నప్పుడు ఒక చిన్న భయం ఉండేది. ఈ సినిమాలో మేము చెబుతున్న పాయింట్ తో ఇంకేదైనా సినిమా వస్తుందా అని ఒక చిన్న టెన్షన్ ఉండేది. కచ్చితంగా మెకానిక్ రాకీలో ఆ ఎలిమెంట్‌కి ఆడియన్స్ సర్‌ప్రైజ్ అవుతారు. ఈ సిని మాలో మేము మెసేజ్ ఇవ్వడం లేదు. అయితే కావాల్సిన వారు అందులో నుంచి మెసేజ్‌ని తీసుకోవచ్చు.

మెకానిక్ రాకీ సినిమా చాలా ఎంటర్ టైనింగ్‌గా ఉంటుంది. సెకండ్ హాఫ్‌కి వచ్చేసరికి అడ్రినలిన్ రష్ ఉంటుంది. ఫస్ట్ హాఫ్‌కి సెకండ్ హాఫ్‌కి జోనర్ మారుతుంది. సెకండ్ హాఫ్ మొదలైన పది నిమిషాల తర్వాత హై స్టార్ట్ అయిపోతుంది. ఫోన్ వస్తే కట్ చేసి జేబులో పెట్టుకునేంత మేటర్ వుంది. మేము ట్రైలర్ లో కథని పెద్దగా రివిల్ చేయలేదు. సినిమాలో చాలా కథ వుంది. అందరూ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది.

**కొత్త దర్శకుడు రవితేజ ముళ్లపూడితో వర్క్ చేయడం గురించి ?**

రవితేజ చాలా స్మార్ట్ డైరెక్టర్. తను ఈ కథని తీయగలుగుతాడని బలంగా నమ్మాను. అద్భుతంగా తీశాడు. సినిమా చూసిన తర్వాత ఆడియన్స్ ఫస్ట్ డైరెక్టర్, రైటింగ్ ని మెచ్చుకుంటారు. ఇది ట్రూ ఇన్సిడెంట్స్ ని బేస్ చేసుకొని తీసిన సినిమా. ఆ ఇన్సిడెంట్స్ ఏమిటనేది ఆడియన్స్‌కి తెలిసిపోతుంది. ఆడియన్స్ కనెక్ట్ అవుతారు.

**జేక్స్ బిజోయ్ మ్యూజిక్ గురించి ?**

నేను ఇప్పుడే సినిమా చూసి వస్తున్నాను. బీజీఎం చింపేశాడు. మ్యూజిక్ అదిరిపోతుంది. పాటలన్నీ చాలా ఎంజాయ్ చేస్తారు.

**ఈ సినిమా గురించి ఒక్క మాటలో చెప్పాలంటే ?**

ఇది అన్ ప్రిడిక్టబుల్ మూవీ. ఊహించని విధంగా వుంటుంది.

## మరో కర్తవ్యం..ఝూన్సీ ఐపీఎస్



ఆర్ కె ఫిలిమ్స్ పతాకంపై ప్రతాని రామకృష్ణ గౌడ్ నిర్మాతగా, బ్యూటీ క్వీన్ లక్ష్మీ రాయ్ ప్రధాన పాత్రలో గురుప్రసాద్ దర్శకత్వంలో తమిళలో విడుదలై ఘన విజయాన్ని సాధించిన "ఝూన్సీ ఐపీఎస్" చిత్రం నవంబర్ 29న గ్రాండ్ గా విడుదలకు సిద్ధమైంది. అత్యధిక థియేటర్లలో భారీ స్థాయిలో రిలీజ్ కు ప్లాన్ చేశారు నిర్మాత ఆర్.కె. గౌడ్. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. తమిళ్ లో సూపర్ హిట్ అయిన "ఝూన్సీ ఐపిఎస్" చిత్రాన్ని తెలుగులో అత్యధిక థియేటర్లలో రిలీజ్ చేస్తున్నాను. లక్ష్మీ రాయ్ త్రిపాత్రాభినయం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ. ఈ చిత్రం మా ఆర్ కె బ్యానర్ కు మంచి పేరు తెచ్చే సినిమా అవుతుంది లక్ష్మీరాయ్ చేసిన మూడు క్యారెక్టర్స్ డిఫరెంట్ షేడ్స్ లో ఉంటాయి. ఫైట్ మాస్టర్ థ్రిల్లర్ మంజు అద్భుతమైన 8 ఫైట్స్ కంపోజ్ చేశారు. మాస్ ప్రేక్షకులను ఫైట్స్ విపరీతంగా ఆకట్టు కుంటాయి విద్యార్థులను మాదక ద్రవ్యాలకు అలవాటు చేసి, యువత భవిష్యత్ ను పెడదారి పట్టించే, డ్రగ్స్ ముఠా ఆటకట్టించే ఐపిఎస్ ఆఫీసర్‌గా, గ్రామాల్లో రౌడీల అగడాలకు అడ్డుకట్టవేసే ఉగ్రనారిగా, కుర్రకారును ఉర్రూతలూగించే గ్లామర్ పాత్రల్లో లక్ష్మీ రాయ్ తన నట విశ్వ రూపాన్ని ప్రదర్శించింది. విజయశాంతి నటించిన కర్తవ్యం లాంటి సినిమా ఇది. కర్తవ్యం చిత్రంతో విజయశాంతి లేడీ సూపర్ స్టార్‌గా ఎదిగారు. కర్తవ్యం చిత్రం ఎలాంటి విజయాన్ని సాధించిందో, ఈ "ఝూన్సీ ఐపీఎస్" చిత్రం కూడా ఘన విజయాన్ని సాధిస్తుంది. త్వరలో ప్రీ రిలీజ్ ఫంక్షన్ చేయబోతున్నాం. సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నవంబర్ 29న అత్యధిక థియేటర్లలో ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నాం. తెలుగు ప్రేక్షకులు ఈ చిత్రానికి విజయాన్ని అందించాలని కోరుతున్నాను అన్నారు.

## 'రాజు వెడ్స్ రాంబాయి' టైటిల్ గ్లింప్స్

'నీది నాది ఒకే కథ', విరాట పర్వం వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన దర్శకుడు వేణు ఉడుగుల నిర్మాతగా మారి తన తొలి నిర్మాణ సంస్థను అనౌన్స్ చేశారు, రాహుల్ మోపిదేవితో కలిసి డోలాముఖి సబాల్టర్న్ ఫిల్మ్స్, మాన్సూన్స్ టేల్స్ బ్యానర్‌పై సినిమాని నిర్మిస్తున్నారు. సాయిలు కంపాటి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఈ చిత్రానికి మేకర్స్ 'రాజు వెడ్స్ రాంబాయి' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను అనౌన్స్ చేశారు. ఖమ్మం, వరంగల్ బోర్డర్ నేపథ్యంలో సాగే ఈ సినిమా యదార్థ కథ ఆధారంగా తెరకెక్కింది. నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందించబడిన మూవీస్ ఎల్లప్పుడూ ప్రేక్షకులలో ప్రత్యేకమైన ఆసక్తిని రేకెత్తిస్తాయి. రాజు వెడ్స్ రాంబాయి శాశ్వతమైన ముద్ర వేయడానికి సిద్ధంగా ఉంది.



టైటిల్ పోస్టర్‌లో హీరో డ్రమ్ వాయిస్తూ వుండగా అతని పక్కన తన ప్రేమికురాలిని ప్రజెంట్ చేస్తోంది. టైటిల్ గ్లింప్స్ అమ్మాయి ఈ డ్రమ్మర్‌తో ప్రేమలో పడిన యెనగంటి రాంబాయిగా తనను తాను పరిచయం చేసింది. అతను డ్రమ్స్ వాయించే విధానాన్ని ఆమె ఇష్టపడుతుంది. యెల్లందులోని బొగ్గు గనుల వంటి గ్రామంలో తన ప్రేమకథ పాపులర్ అని ఆమె చెబుతుంది. ఆమె తమ ప్రేమకథను తీన్‌మార్, దోమార్, నాగిని చెప్పడం ఆసక్తికరంగా వుంది.




చెప్పాలని ఉంది, అలనాటి సిత్రాలు, శాకుంతలం, హ్యాపీ ఎండింగ్ వంటి సినిమాలతో టాలెంటెడ్ యంగ్ హీరోగా పేరు తెచ్చుకున్నారు యష్ పూరి. ఆయన సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ లో కీలక పాత్రలో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నారు. సమంత, వరుణ్ ధావన్ ప్రధాన పాత్రల్లో దర్శకద్వయం రాజ్ అండ్ డీకే రూపొందించిన సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ రీసెంట్‌గా అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్‌కు వచ్చి సూపర్బ్ రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. ఈ సిరీస్ లో ఓ కీలక పాత్రను పోషించారు యంగ్ హీరో యష్

## నట జీవితానికి మరోమెట్టు "సిటాడెల్ - హనీ బన్నీ" వెబ్ సిరీస్


పూరి. సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ లో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉందని...ఈ సిరీస్ తన నట జీవితంలో మరో మెట్టు పైకి తీసుకెళ్లిందని యష్ పూరి సోషల్ మీడియా ద్వారా పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఇచ్చిన రైటర్ సీతాకు, తనకు సపోర్ట్ చేసిన నటి సమంత మరియు దర్శకులు రాజ్ డీకేకు తన కృతజ్ఞతలు తెలిపారు. సమంత, వరుణ్ లాంటి పవర్ హౌస్ పర్ ఫార్మర్స్ తో కలిసి నటించే అవకాశం రావడం తన కెరీర్ లో మర్చిపోలేనని యష్ పూరి తన పోస్ట్ లో తెలిపారు. త్వరలో మరిన్ని క్రేజీ ప్రాజెక్ట్స్ లైనప్ చేసుకుంటున్నారీ యంగ్ హీరో.

## డిసెంబర్ 20న 'బచ్చల మల్లి'



అల్లరి నరేష్ యూనిక్ మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్ బచ్చల మల్లి. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగదేవి దర్శకత్వంలో హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా నిర్మించిన ఈ చిత్రం థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది. మేకర్స్ అధికారికంగా అనౌన్స్ చేసినట్లుగా, బచ్చుల మల్లి డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. క్రిస్మస్, న్యూ ఇయర్ సెలవుల బెనిఫిట్ వుంటుంది కాబట్టి సినిమా థియేటర్లలోకి రావడానికి ఇది పర్ఫెక్ట్ టైం. రిలీజ్ డేట్ పోస్టర్ నరేష్ రగ్గడ్ న్యూ లుక్‌లో అందరిద్రుష్టిని ఆకర్షించింది. చెదిరిన జుట్టు, గుబురు గడ్డంతో, సిగరెట్ తాగుతూ నరేష్ ఇంటెన్స్ అవతార్ అదిరిపోయింది. ఫస్ట్ లుక్, బర్త్ డే స్పెషల్ గ్లింప్స్, ఫస్ట్ గ్లింప్స్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఒక నెలలో సినిమా ప్రేక్షకులు ముందు వస్తుండటంతో మేకర్స్ నెక్స్ట్ ప్రమోషనల్ యాక్టివిటీస్ ని ప్రారంభిస్తారు. అమృత అయ్యర్ కథానాయికగా కనిపించనున్న ఈ చిత్రానికి సీతారామం ఫేమ్ విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు.

## కియారా అంత అహంకారా?



ఏదో సరదాకి లేదా ఊసు పోక ఏదో ఒక పని చేసేస్తామంటే కుదరదు. అలా చేసేవి కచ్చితంగా వివాదాన్ని మోసుకురావొచ్చు. అలాంటివి ఈ సోషల్ మీడియా యుగంలో చినికి చినికి గాలివానగా మారతాయి. నెటిజనులు ఏదీ తేలిగ్గా తీసుకోవడం లేదు.. ప్రతిదీ తరచి తరచి చూస్తున్నారు.. సూటిగా విమర్శిస్తున్నారు. ఇప్పుడు స్టార్ హీరోయిన్ కియరా అద్వాణీ కూడా అలానే బుక్కయింది. కియారా అద్వానీ తాజా ఇన్‌స్టా పోస్ట్ సోషల్ మీడియాలో పెద్ద డిబేట్‌కి తెరలపింది. ఇంతకీ కియరా ఏం చేసింది? అంటే... సింధీ లైఫ్‌స్టైల్‌కు సంబంధించిన స్నీక్ పీక్‌లో చూపిస్తూ గోల్డెన్ టూత్ బ్రష్ ఫోటోని షేర్ చేసిన కియరా..నువ్వే చెప్పు... మీరు సింధీ అని చెప్పకుండానే సింధీగా మారాను అని క్యాప్షన్ ఇచ్చింది. బ్యూటీ షేర్ చేసిన మెరిసే బంగారు టూత్ బ్రష్ పెద్ద చర్చకు కారణమైంది. ఇది కియరాలోని అపరిపక్వతను, సాంస్కృతిక అహంకారం రెండింటినీ సూచించిందనేది నెటిజనుల విమర్శ. కియరా తెలివైన పబ్లిసిటీ బాగానే ఉంది కానీ, ఒక్కోసారి ఎవరికీ హాని కలిగించకపోయినా ఆ పని వల్ల తాను తిరిగి హర్టయ్యే పరిస్థితి వస్తుందని ప్రూవ్ అయింది. అయితే కియరా ఏ ఉద్దేశంతో ఆ వ్యాఖ్యను షేర్ చేసినా కానీ, ఇతరులు తమ చిత్తశుద్ధి, పరిశీలనా ధృక్పథంతో ఏ సమస్యా లేకుండా చేయగలరు. వృత్తి పరంగా కియరా నటించిన గేమ్ ఛేంజర్ విడుదలకు రావాల్సి ఉంది. శంకర్ తెరకెక్కించిన ఈ చిత్రంలో రామ్ చరణ్ కథానాయకుడు. ఒక యువ ఐఏఎస్ రాజకీయ నాయకుడిగా మారాక ఏం జరిగిందనేది తెరపై వీక్షించవచ్చు.

## కేసీఆర్ స్ఫూర్తితో 'కేశవ చంద్ర రమావత్'



రాకింగ్ రాకేష్ కథానాయకుడిగా నటిస్తున్న మూవీ 'కేశవ చంద్ర రమావత్' (కెసిఆర్), గ్రీన్ ట్రీ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ మూవీకి గరుడవేగ అంజి దర్శకత్వం వహించారు. అన్నన్య కృష్ణన్ కథానాయికగా నటిస్తున్నారు. రాకింగ్ రాకేష్ స్వయంగా నిర్మించారు. ఈ సినిమా టీజర్, ట్రైలర్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. 'కేశవ చంద్ర రమావత్' ఈనెల 22న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్‌ని గ్రాండ్‌గా నిర్వహించారు. ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. నాకు సినిమాలతో పరిచయం తక్కువ. సినిమా వేడుకలకి వెళ్ళడం అరుదు. రాకేశ్ గురించి తెలుసుకున్న తర్వాత వేడుకకు రావాలనిపించింది. రాకేశ్‌కి ఆశీర్వదించడం కోసం ఈ వేడుకకు వచ్చాను. ఎక్కడో మారుమూల గ్రామంలో పుట్టి ఒకొక్క మెట్టు ఎదుగుతూ రాకింగ్ రాకేశ్‌గా పేరు తెచ్చుకోవడం చాలా సంతోషం. జబర్దస్త్‌తో తెలుగు ప్రేక్షకులందరి ప్రేమని పొందాడు. రాకేశ్, కేసీఆర్‌గారి స్ఫూర్తితో అద్భుతమైన సినిమా తీయడం చాలా సంతోషం. కేసీఆర్ అంటే ఒక చరిత్ర. రాష్ట్రం సాధించడమే కాదు రాష్ట్రాన్ని పదేళ్ళు అద్భుతమైన ప్రగతి పథంలో నడిపిన నాయకుడు కేసీఆర్. వారి కృషిని పోరాటాన్ని ప్రజలకు చూపించే ప్రయత్నం రాకేశ్ చేశాడు. జనరల్‌గా పవర్‌లో వుండే పార్టీకి సినిమా తీస్తారు. కానీ అధికారంలో లేకపోయినా సినిమా తీయడం రాకేశ్‌లోని నిజమైన ప్రేమ, ధైర్యం. అందరూ ఈ సినిమా చూసి రాకేశ్ ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను' అన్నారు.

## యాక్షన్ కింగ్ కు గౌరవ డాక్టరేట్



సౌత్ ఇండియా సినీ ప్రపంచంలో యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా పేరు తెలియని వారు ఉండరు. హీరోగా ఎన్నో హిట్లు సాధించి హీరోగా తన స్టామినాను యావత్ సినీ ప్రపంచానికి పరిచయం చేసిన అర్జున్ సర్జ, నిజజీవితంలోనూ ఆధ్యాత్మికంగా సామాజికపరంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. అటువంటి వ్యక్తినీ ఎంజీఆర్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌తో నిన్న సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఎంతో మంది ప్రొఫెసర్స్ అర్జున్ ని ఘనంగా సన్మానించారు.

## పల్లెటూరి నేపథ్యంగా సాగే 'కరణం గారి వీధి"

క్రిట్టు తాటికొండ, కష్మీరా,రోహిత్, వైశాలి, సునీల్ రావినూతల, శ్రీ గోపి చంద్ కొండ నటిస్తున్న సినిమా "కరణం గారి వీధి". ఈ చిత్రాన్ని సౌత్ బ్లాక్ బస్టర్ క్రియేషన్స్ బ్యానర్ పై అడవి అశోక్ నిర్మిస్తున్నారు. దర్శకద్వయం హేమంత్, ప్రశాంత్ తెరకెక్కిస్తున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో సాగే కంప్లీట్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ చిత్రమిది. త్వరలోనే గ్రాండ్‌గా థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో కరణం గారి వీధి సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ను ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు హేమంత్ మాట్లాడుతూ - పల్లెటూరి నేపథ్యంగా సాగే కంప్లీట్ ఎంటర్ టైనింగ్ మూవీ ఇది. మనం నిజ జీవితంలో చూసే వాస్తవిక ఘటనలు ఉంటాయి. కరణం గారి వీధి సినిమాను అందరికీ నచ్చేలా రూపొందిస్తున్నాం. త్వరలోనే రిలీజ్ డేట్ ప్లాన్ చేసి మీ ముందుకు చిత్రాన్ని తీసుకొస్తాం. అన్నారు.



**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**